


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 28 జనవరి 2026 పేజీలు 16


# మల్కాజిగిరి అభివృద్ధిలో మరో కలికితురాయి

- అట్టహాసంగా వాజ్ పేయి నగర్ ఆర్‌యుబీ పనులు ప్రారంభం
- రూ.87.28 కోట్లతో రెండు కీలక రైల్వే అండర్‌పాస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఈ బ్రిడ్జిలు అన్నీ రెండేళ్లలో పూర్తి చేయిస్తా ఎంపీ ఈటల రాజేందర్
- ఎంపి వర్సెస్ ఎమ్మెల్యే మధ్య క్రెడిట్ వార్
- బీజేపీ, బీఆర్ ఎస్ నేతల నినాదాలతో సభలో అలజడి
- మల్కాజిగిరి అభివృద్ధిలో మరో కీలక అడుగు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నూతనంగా చేపడుతున్న ఈ ఆర్ యుబీ బ్రిడ్జిలు అన్నీ రెండేళ్లలో పూర్తి చేయిస్తా నని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.సోమ వారం ఆయన, రూ .80.47 కోట్ల కేంద్ర నిధు లతో మల్కాజిగిరి సర్కిల్ వాజ్‌పేయినగర్ లో చేపట్ట బోయే రోడ్ అండర్ బ్రిడ్జ్ (ఆర్ యుబీ), సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ సమీపంలో పరిమిత ఎత్తు సబ్వే (ఎల్ హెచ్‌ఎస్) నిర్మాణ పనులకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో ఎంపీ ఈటల రాజేందర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, నేను గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పని చేసినప్పుడు రూ 800 కోట్లతో హుజురాబాద్ నియోజకవర్గంలో మిగతా 2లో

## యోగా సాధకులు షెడ్డును సద్వినియోగం చేసుకోవాలి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులోని బికెగూడ పార్క్ లో ఏర్పాటు చేసిన నూతన షెడ్డును యోగా సాధకులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.పార్కులో రూ.39 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన షెడ్డును కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పచ్చని మొక్కలను పెంచాలని అధికారులను ఆదేశించారు.సందర్శకులకు,వాకర్స్,యోగా సాధకులు, సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీనిచ్చారు.అనంతరం సనత్ నగర్ డివిజనులోని 60 ఫీట్ రోడ్డులో ఉన్న సాయిబాబానగర్ లో పర్యటించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ,రోడ్ల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు.స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను తొలగించి ప్రమాదాన్ని నివారించాలని ఆదేశించారు.వీలైనంత త్వరగా కాలనీలోని అన్ని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి,జిహెచ్‌ఎంసీ అమీర్ పేట సర్కిల్ డీసీ సుజాత,డీఈ మహేశ్,విద్యుత్ శాఖ డీఈ కృష్ణారావు,ఉద్యానవన శాఖ అధికారి సైదులు గౌడ్,జిహెచ్‌ఎంసీ శానిటేషన్ డీఈ వెంకటేశ్,జలమండలి మేనేజర్ సింధూజ,బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,సీనియర్ నాయకుడు హన్మంత రావు,నాయకులు కొత్తపల్లి రమేశ గౌడ్,కొత్తపల్లి అర్జున్ గౌడ్, సురేశ్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,శేఖర్,గోపిలాల్ చహాన్,అశోక్ యాదవ్,నారాయణ రాజు,కూతురు నర్సింహ,గుడిగె శ్రీనివాస్ యాదవ్,బాలరాజ్,హరిసింగ్,ఖలీల్ తదితరులున్నారు.

# వేసవి కార్యాచరణపై జలమండలి కసరత్తు

## మార్చి నాటికి పనులు పూర్తి చేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి వేసవి కార్యాచరణపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమీక్ష సమావేశానికి ఈడీ మయాంక్ మిట్టల్ తో పాటు డైరెక్టర్ లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమీక్ష సమావేశంలో ఇప్పటివరకు మంజూరు చేసిన వాటర్ సప్లై, సీవరేజ్ పనులు, ఇంకుడు గుంతలు, డీ-సిల్టింగ్ పనులు, ట్యాంకర్ డెలివరీ తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. **మార్చి నాటికి పనులు పూర్తి..** ఎండీ మాట్లాడుతూ.. వేసవి కార్యాచరణ అమలుకోసం మొత్తం 12 సర్కిల్ లకు ఒక్కొక్క సర్కిల్ కి ఒక సీజీఎంను అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించామని అన్నారు. వీరు ఇప్పటివరకు మంజూరు చేసిన మంచినీరు, సీవరేజ్ పనులను మార్చి 31 నాటికి పూర్తి చేసేలాగా యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని వారికి సూచించారు.పనులు చేపట్టేట ప్పుడు భద్రత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులు చేపట్టేలా చూసుకోవాలని అన్నారు. పనులు పూర్తిచేసిన అనంతరం వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూ చిం చారు. తవ్వకాలకు చేపట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులను ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చే యాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రోడ్డు పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేసి నగరవాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. మిగతా 2లో



# మల్కాజిగిరి అభివృద్ధిలో మరో కలికితురాయి




**మొదటి పేజీ తరువాయి :** ఒక రోడ్డు వేయించిన. అప్పుడు కేవలం పట్టాల మీదనే ఒక బ్రిడ్జికి 6 కోట్లు మాత్రమే రైల్వే డిపార్ట్మెంట్ వారు ఇచ్చారు. ఆ బ్రిడ్జికి కేంద్రం రాష్ట్రం రెండు నిధులు మంజూరు చేసే నిబం ధన ఉండడంతో పూర్తి కావడానికి చాలా ఆలస్యం అయ్యిందన్నారు. మల్కాజిగిరిలో అభ పనులు ప్రచారంలో సోషల్ మీడియా ప్రచారం జోరుగా ఉందని తను చూస్తున్నా నని సెటైర్లు వేశారు. మరీ, 2014 లో మల్కా జిగిరి వాజ్ పేయినగర్ లో అప్పటి మంత్రి హరీష్ రావు ఒక శిలాఫలకం వేశారు. ఇప్పటి కీ ఇక్కడ తట్టెడు మట్టి ఎత్తలేదు. శిలాఫలకం వద్ద పిండాలు పెట్టిన పరిస్థితి ఏర్పడింది. పుష్కర కాలం గడచినా (12 ఏళ్ళు) ఇక్కడ ఆర్ యుబీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకు లు చెప్పాలని చురుకలంటించారు. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం జోరుగా సాగిస్తు న్నారని, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఆర్ యుబీ, ఆర్ ఓబీ ఇతర అభివృద్ధి పనులకు నిధులు తాను తెస్తుంటే మరొకరు సోషల్ మీడియాలో ప్రచారం చేసు కుంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తు న్నారన్నారు. 2022 లో కేంద్రం ఒక కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రాలు సహకరిస్త లేరు రైల్వే ప్రాజెక్టు ఆలస్యం అవుతున్నా యని అందుకే మొత్తం నిధులు రైల్వే ద్వారా నే అందించాలనే ఆలోచన చేసిన మహనీ యుడు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 1993 బొల్లారంలో ఒక బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు, భూ సేకరణ కూడా జరిగింది. కానీ 33 సంవత్సరాలు అయినా ఆ పని మొదలు కాలేదు. ఎంఎంటీఎస్ రైల్వే లైన్ కి రూ 1043 కోట్లు ఖర్చు ప్రతిపాదన చేస్తే అందులో రాష్ట్రం రూ 400 కోట్లు ఇవ్వాలి, కానీ ఇవ్వ లేదు. అందుకే ఆ మొత్తం 1043 కోట్లు రైల్వే డిపార్ట్మెంట్ ఇచ్చి పూర్తి చేసిందన్నారు. ఎంపీ గా నేను ప్రధానికి లేఖ రాసిన. రైల్వే బోర్డు కమిటీ మెంబర్ గా అధికారులతో నాలుగు సార్లు మీటింగ్ పెట్టిన..రైళ్ళ వేగం, ఫ్రీక్వెన్సీ పెరిగింది.. రైల్వే లైన్ల మీదకు మనుషులు, పశు వులు రాకుండా చూడాలని కోరాను. అందుకు అనుగుణంగా హైదరాబాద్ లో 100 పాయింట్స్ లో అండర్ పాస్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారని తెలిపారు. చిన్న చిన్న పనులకు కూడా రాష్ట్రంలో కాంట్రాక్టర్స్ ముందుకు రావడం లేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ దుస్థితి అన్నారు. ప్రజల కోణంలోనే పని చేస్తాం తప్ప.. ఎవరు అధికారంలో ఉన్నారు అని చూసే వ్యక్తిని కాదు నేను అని స్పష్టం చేశారు. ప్రజల కోసం ఒక ఎంపీగా, గతంలో ఓ వ్యక్తి చెంప చెళ్లుమనిపించిన. ఈ అధి కారులు, పోలీసులు స్పందించకపోతే కొట్టిన.తెలంగాణ గడ్డ మీద గుండాలు, ల్యాండ్ గ్రాబర్స్ భరతం పట్టడమే నా పని. జీహెచ్ఎంసీ మీటింగ్ కి నేను పోతే మీరెం దుకు ఈ మీటింగ్ కి వచ్చారని కొంత మంది కార్పొరేటర్లు అడిగారు. 45 మంది కార్పొరేట ర్లు ఉన్న నియోజకవర్గం మల్కాజిగిరి, మా కార్పొరేటర్లకు నిధులు ఇప్పించడం నా బాధ్యత. నేను మాట్లాడిన తరువాత 4 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరైనాయని ఆయన **తెలిపారు. చిన్న పని కోసం అయినా దరఖాస్తు పట్టుకొని పోవడం నా నైజం.** పదవులు ఉంటాయి పోతాయి కానీ ప్రజలు ప్రజాస్వామ్యం శాశ్వతమ న్నారు. అంతకు ముందు సభలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విన్నవించిన అన్నీ సమస్యలు పరిష్కా రానికి, అభివృద్ధి పనులు చేయించడానికి నా వంతు కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేం దర్ స్పష్టం చేశారు.

**మల్కాజ్‌గిరి అభివృద్ధిలో మరో కీలక అడుగు:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి** .. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధిలో మరో చారిత్రక ఘట్టం ఆరంభమైందని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేడు వాజ్ పేయినగర్ ఆర్ యుబీ, సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ సమీపంలో పరిమిత ఎత్తు సబ్ వే నిర్మాణ పనుల కు శంకుస్థాపన చేసుకో వటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గాన్ని రైల్వే చక్ర బంధం నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టులు చేపట్టామని తెలిపారు. రైల్వే ఆర్ యుబీ ప్రాజెక్టుల సాధన కోసం పలు మార్లు రైల్వే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించానని, రాష్ట్ర ప్రభు త్వం ద్వారా అవసరమైన ఎన్ ఓసీ లు సాధించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయించామని చెప్పారు. రాబోయే మూడేళ్లలో మల్కా జిగిరి నియోజక వర్గంలో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసి, లెవెల్ క్రాసింగ్ ల వద్ద ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా పరిష్క రిస్తామని తెలిపారు. మిగతా ఆర్ యుబీల కు కూడా త్వరలో శంకుస్థాపన లు చేయను న్నట్లు ఆయన వెల్లడించారు. ఇండ్లు, ఆస్తు లకు నష్టం కలగకుండా సరైన అలైన్ మెంట్ తో పనులు చేపడతామని, ఇందుకు రైల్వే అధికారులు పూర్తి సహకారం అందిస్తు న్నారని చెప్పారు.

**పోటాపోటీగా నినాదాలు..** కాగా, ఈ ఆర్ యుబీ పనులు మేము చేశామంటే మేమే చేశామని ఎంపీ, ఎమ్మెల్యే లు ప్రకటించుకోవడంతో వారికి మద్దతుగా బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు బిగ్గరగా నినాదాలు చేయడంతో క్రెడిట్ వార్ తో ఒక్కసారిగా సభలో అలజడి రేకెత్తింది. దీంతో మరో మారు ఈ సభలో వాతావరణం వేడెక్కింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ డిఆర్ఎం, సికింద్రాబాద్ డివిజన్, రామారావు ఏడిఆర్ఎం, హైదరా బాద్ డివిజన్, ఎ. శ్రీధర్ సీపీఆర్వో, సౌత్ సెంట్రల్ రైల్వే ఉదయ్‌నాథ్ డీజీఎం (జన రల్), సౌత్ సెంట్రల్ రైల్వే, కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్, వి. శ్రవణ్ కుమార్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, కొంతం దీపిక నరేష్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, బీఆర్ఎస్ నాయ కులు భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, బుద్ధి నర్సింగ్ రావు, బీజేపీ నాయకులు వీకే మహే ష్, బాల్ లింగం, ఆర్ కె శ్రీనివాస్,భానుప్రకాష్,జీడి. బాలచందర్ గౌడ్, రమేష్ గౌడ్, సంతోష్ ముదిరాజ్, మేకల మోహన్ యాదవ్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి కార్యాచరణపై జలమండలి కసరత్తు

**మొదటి పేజీ తరువాయి :**18 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలి... రానున్న 90 రోజుల్లో ఓఆర్ ఆర్ పరిధిలో 18 వేల ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలాగా.. ఒక్కో నోడల్ ఆఫీసర్ 2 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులకు సూచిం చారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించి అనుమతులు పొందాలని సూచించారు.జలమండలి పరిధిలో 200 గజాల ప్రతి ఇంట్లో ఇంకుడు గుత అవసరమని.. 300 గజాల పైనున్న ప్రతీ ప్రాంగణంలో ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మాణం చేసుకోవాలని ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ నుండి ఓఆర్ఆర్ వరకు భూగర్భ జలాలు పెంచే లక్ష్యంగా ప్రతి నోడల్ ఆఫీసర్ శక్తివంతన లేకుండా పని చేయాలని కోరారు. అలాగే, కొత్త కనెక్షన్ల కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలించి.. మంజూరు చేసే సమయంలో ఇంకుడు గుంత తప్పనిసరి నిర్మించేలాగా రెవెన్యూ నియమాలను మార్పు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.**డీ-సిల్టింగ్ డ్రైవ్..** రానున్న 4 నెలల్లో జలమండలిలోని పరిధిలోని సీవరేజ్ లైన్ లైన్ లను.. అన్నీ మ్యాన్ హోళ్లను డీ-సిల్టింగ్ చేయాలని అధికారులకు లక్ష్యంగా




నిర్దేశించారు. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిన 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ మే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మే చివరి నాటికి అన్ని సివరేజ్ లైన్లు, మ్యాన్ హోళ్ళు డీ సిల్టింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2024 అక్టోబర్ 2 నుండి డీ సిల్టింగ్ పనులు చేపట్టి.. ఈ రోజు నాటికి నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 48,887 ప్రాంతాల్లో 6,285 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్, 4.87 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 20 నుంచి 30 శాతానికి తగ్గాయి.

**24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ...** రానున్న వేసవిలో 24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ చేసేలాగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఫిల్లింగ్ స్టేషన్ లు, ఫిల్లింగ్ పాయింట్ లను అదనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డిమాండ్ ను తట్టుకునేందుకు వీలుగా .. అవసరమైతే అదనపు ట్యాంకర్ లను సమకూర్చుకోవాలని ఆదేశించారు. ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లో నీరు సరఫరా చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ సీజీఎంలు, జీఎంలు జీఎంలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలి

**కార్పోరేటర్ బానోతు సుజాత నాయక్**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : అగ్రికల్చర్ కాలనీలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్ర మోహన్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి కాలనీలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.బీటీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని కాంట్రాక్టర్ ను అధికారులను ఆదేశించారు. 50 అడుగుల రోడ్లో డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసులు కోరగా అగ్రికల్చర్ హౌసింగ్ సొసైటీ లో ఉన్న నిధులతో అట్టి పనులను చేపట్టుకోవాలని కార్పొరేటర్ కాలనీ వాసులకు సూచించారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి కోట్లాది రూపాయలు డివిజన్ అభివృద్ధికి మంజూరు చేయించి అభివృద్ధి పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి కి చెల్లిస్తున్న పన్నులతోనే అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ ఖతీంవశ్రీట, అగ్రికల్చర్ కాలనీ ప్రధాన కార్యదర్శి అగ్రికల్చర్ కాలనీ ప్రధాన కార్యదర్శి జితేందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,రాము నేత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల మహాపడిపూజ



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : శివస్వాముల మహాపడిపూజ మహోత్సవ కార్యక్రమం గాయత్రీనగర్ డివిజన్‌లోని పర్వత్‌నగర్‌లో గవిరెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో వారి స్వగృహంలో 20వ మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు డి. మస్తాన్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్, ఆదినారాయణ, రాము, శివ స్వాములు, స్థానిక కాలనీవాసులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



వెంగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ ఎస్పి ఎం. శ్రీధర్ రెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ సమగ్ర శిక్ష పి.రాధారెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి.వి. రవిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**–అల్లాపూర్, మేజర్‌న్యూస్**

## బంజారాహిల్స్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల విషయంలో అవగాహన కార్యక్రమం




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ భద్రత, నివారణ చర్యలపై పౌరులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కవియుద్దీన్ మాట్లాడుతూ, పెరుగుతున్న సాంకేతిక వినియోగంతో పాటు సైబర్ నేరాలు కూడా అధికమవుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలను అనవసరంగా ఇతరులకు పంచుకోకూడదని, అనుమానాస్పద కాల్స్, సందేశాల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సెక్టార్ ఎస్.ఐ.శ్రీనివాసులు సైబర్ నేరాల విధానాలు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలపై వివరించారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం రోడ్ నంబర్ పన్నెండులోని ఎన్బీటీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం పదకొండు గంటలకు జరిగింది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సైబర్ నేరాలపై సమాచారం లేదా ఫిర్యాదుల కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, లేదా సబ్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసులు ద్వారా వివరాలు అందించవచ్చని పోలీసులు తెలిపారు.

## ఆర్థిక ఫలితాలని ప్రకటించిన కరూర్ వైశ్యా బ్యాంక్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : కరూర్ వైశ్యా బ్యాంక్ గత ఏడాది డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసిక/తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని ది కరూర్ వైశ్యా బ్యాంక్ ఎండీ, సిఇఒ బి.రమేష్ బాబు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మొత్తం వ్యాపారం గత ఏడాదికన్నా 16.29 శాతం వృద్ధి చెందిందనట్లు తెలిపారు. త్రైమాసికలో 4.15 శాతం పెరుగగా, డిపాజిట్లు గత ఏడాదికన్నా 15.57 శాతం వృద్ధి చెంది త్రైమాసికలో 3.71 శాతం పెరిగిందని తెలిపారు. రుణ చిట్టా గత ఏడాదికన్నా 17.16 శాతం వృద్ధి చెందిందని, త్రైమాసికలో 4.67 శాతం పెరిగి, గత ఏడాదితో పోలిస్తే, సీఏఎస్ఏ నిష్పత్తి 27.23 శాతం వద్ద నిలిచిందని తెలిపారు. మొత్తం వ్యాపారం రూ. 2,11,647 కోట్లు దాటిందని తెలిపారు. అన్ని వ్యాపార విభాగాల్లోనూ సాధించిన సమగ్రమైన ప్రగతి, ఎన్నడూ లేనంతగా గతేడాది ముగిసిన త్రైమాసిక నికర లాభం రూ.690 కోట్లకు చేరడానికి దోహదపడిందని తెలిపారు. ఈ ఒక్క త్రైమాసికలోనూ సాధించిన నికర లాభం, 2021-22లో బ్యాంక్ సాధించిన వార్షిక లాభంకన్నా ఎక్కువ అన్నారు. ప్రస్తుత త్రైమాసికలో మనం 2.05 శాతం ఆర్ఓఏ సాధించామని చెప్పారు.

## భాగ్యనగర్ కాలనీలో సీసీ రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ దర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ, రోడ్ నెంబర్2 మరియు రోడ్ నెంబర్3లో రూ.35 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాలనీ సభ్యులతో కలిసి నూతనంగా నిర్మించిన రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తనపై పెట్టుకున్న భరోసా, విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా ప్రజల కోసమే పని చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ఇంకా ఏవైనా సమస్యలు లేదా అవసరమైన పనులు ఉంటే, ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని, ప్రజా ప్రభుత్వం సహకారంతో వాటిని పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎం.వి రాము, జనరల్ సెక్రటరీ జగన్నాథ్ రెడ్డి, రమేష్ గౌడ్, వేణుగోపాల్, జగన్మోహన్, శ్రీనివాస్ రెడ్డి, రవి యాదవ్, వెంకటేష్, సాయి కుమార్, షఫీఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ముసుగులో అంబీర్ చెరువు హతం

**- మురుగునీటి ముప్పులో అంబీర్ చెరువు - గుర్రపుడెక్క తొలగింపులో పర్యాటక శాఖ, జీహెచ్ఎంసీ ఘోర వైఫల్యం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఒకప్పుడు ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన అంబీర్ చెరువు నేడు దుర్గంధానికి చిరునామాగా మారింది. పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా నిలిచిన ఈ సరస్సు ప్రస్తుతం మురుగునీరు, గుర్రపుడెక్కతో నిండిపోయి పూర్తిగా అందవిహీనంగా మారడంతో సంబంధిత శాఖల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చుట్టుపక్కల హోటళ్లు, నివాస సముదాయాల నుంచి వెలువడుతున్న మురుగునీరు ఎలాంటి శుద్ధి లేకుండా నేరుగా చెరువులోకి చేరుతుండటంతో నీటి నాణ్యత పూర్తిగా దెబ్బతింది. చెరువు అంతటా విస్తరించిన గుర్రపుడెక్క కారణంగా నీటి ఉపరితలం కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఫలితంగా చెరువు నుంచి తీవ్రమైన దుర్గంధం వ్యాపించి, ఒకప్పుడు పర్యాటకులను ఆకర్షించిన ఈ ప్రాంతం నేడు స్థానికులు సైతం దూరంగా ఉండాల్సిన దుస్థితికి చేరింది. చెరువు దుస్థితిపై అధికారులు పలుమార్లు పరిశీలనలు, సమీక్షలు నిర్వహించినట్టు ప్రకటించినా అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిసారి హడావుడి, హామీలే తప్ప క్షేత్రస్థాయిలో గణనీయమైన మార్పు కనబడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక శాఖ, జీహెచ్ఎంసీ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే చెరువు పునరుజ్జీవన చర్యలు ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్లక్ష్యంపై పర్యావరణ నిపుణులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అంబీర్ చెరువు పూర్తిగా మృతావస్థకు చేరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. తక్షణమే మురుగునీటి ప్రవాహాన్ని నిలిపివేసి, గుర్రపుడెక్కను తొలగించడం, సమగ్ర శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచిస్తున్నారు. అంబీర్ చెరువు పునరుద్ధరణ కేవలం పర్యావరణ పరిరక్షణకే కాదు, నగర ప్రజల ఆరోగ్య భద్రతకు కూడా అత్యంత కీలకమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. బాధ్యత వహించాల్సిన శాఖలు ఇకనైనా మాటలకే పరిమితం కాకుండా తక్షణ కార్యాచరణకు దిగాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXVI ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.**
I.A.No. 1426 of 2023
In
A.S.NO. 105 OF 2023
Between :
B. Prem Kumar Yadav
...Petitioner/Appellant
AND
J. Heran& Others
...Respondent/ Respondent
To,
1) Nagappa S/o Late Sharnaappa,
2) Shekhar S/o Kanthbai,
3) SureshS/o Kanthbai
4) Sangappa S/o Kanthbai,
5) Raj S/o Kanthbai,
6) Somappa, S/o Sharnaappa,
All R/o. 13-6-437/A/9, Balaji Nagar, Ring Road, Mehadipatnam,Hyderabad.
7) J. Mohan Lal, S/o Late Sri Karan,
8) J. Venkatesh, S/o Late Sri Karan,
Both R/oNear Water Tank, PotttiSriramulu Nagar, V.J.NagarColony, Hyderabad.
9) Smt. Geetha Bai, W/o Doraswamy,
10) Munni, W/o Kamalsingh,
11) J Swaroopa, D/o Late Sri Babaiah, R 9-11 are R/o H.No.13-6-249/1, Jafferguda,Karwan, Hyderabad.
Respondents/ Defendants
Take notice that the Appellant herein namely B.Prem Kumar Yadav has filed theapplication in AppealAgainst the Judgement and Decree Dated 30.01.2020 for Setting aside the Judgment Dated 30.1.2020 in O.S.No.229 of 2013before the Hon'ble Court and the same is posted to 27.2.2026 for your appearance.
Hence you are hereby called upon to appear either in person or through Advocate on 27.2.2026 at 10:30 AM before the Hon'ble Court lest the matter would be decided as per law.
// By order of Court //
Place: Hyderabad.
Date : 22.01.2026
**M.VIDYA SAGAR,** Advocates
13-6-460/115, Maheshnagar,
Shivbagh, Gudimalkapur, Hyd.
Mobile No: 99480-46972

## మల్కాజిగిరిలో...అధికారులు ప్రొటోకాల్ పాటించరా...? : డీసీని నిలదీసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**-ఎమ్మెల్యే రాకముందే...మల్కాజిగిరి కార్యాలయంలో జాతీయ జెండా విష్కరణ**

**-ఖంగుతిన్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు -నేను వచ్చేంత వరకూ ఆగలేరా...?**

**-సారీ చెప్పిన డీసీ జకియా సుల్తానా**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం వివాదాస్పద మైంది. ఉదయం 7 గంటలకు నిర్వహించను న్న ఈ కార్యక్రమానికి, మల్కాజిగిరి సర్కిల్ అధికారులు ఒక్క రోజు ముందుగానే, ప్రొటో కాల్ ప్రకారం, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి తాను తప్పకుం డా వస్తానని ఎమ్మెల్యే కూడా ముందుగానే, సంబంధిత అధికారులకు సమాచారం అందజేశారు. అయితే, ఉదయం 7 గంటల తరువాత (సుమారు 20 నిమిషాలు) ఆలస్యంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి తరలి వచ్చారు. అప్పటికే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగి పోయింది. అధికారులు ఎవ్వరూ ఆ సమయంలో అక్కడ లేక పోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఇది ఘోర అవమా నంగా భావించిన ఎమ్మెల్యే, అక్కడే కార్యాలయంలో ఉన్న మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జకియా సుల్తానాను పిలిపించారు. నేను రాకుండానే జెండా ఎలా ఎగర వేశారని ప్రశ్నించారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి తను రాకముందే జాతీయ జెండా ఆవిష్కరిస్తారా, ప్రొటోకాల్ పాటించరా అని నిలదీశారు. దీనికి స్పందిం చిన డీసీ జకియా సుల్తానా మాట్లాడుతూ.. జెడ్సీ సమయానికి రావడంతో ముందుగా నిర్ణయించిన సమయం ప్రకారం, తమ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు 7 గంట లకు నిర్వహించామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే రాకుండా, లేకుండా ఎలా జెండా ఎగర వేస్తారని ఓ 20 నిమిషాలు నా కోసం ఆగలేరా ఇది మంచి పద్ధతి కాదన్నారు. మీకు, మీ పదవికి గౌరవం ఇచ్చి, గణతంత్ర దినోత్సవం కాబట్టి వదలి వేస్తున్నామని లేదంటే ఇక్కడే ధర్నా చేసే వాళ్ళమని ఎమ్మెల్యే ఘాటుగా



స్పందించారు. మల్ఓ జరిగే అభివృద్ధి పనులు కార్యక్రమాలు కూడా తనకు సమాచారం అందచేయరని, కొన్ని గంటల ముందు చెప్పి చేతులు దులుపు కుంటున్నారని ఇదంతా అధికారులకు తెలి యక చేసింది కాదని, డీసీ, ఇంజినీరింగ్ విభాగం అధికారుల పని తీరును ఈ సందర్భంగా ఎమ్మెల్యే తప్పుబట్టారు. దీంతో డీసీ జకియా సుల్తానా అందరి ముందు బహిరంగ క్షమాపణ చెప్పారు. శాంతించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, తన పార్టీ నాయకులతో కలిసి అక్కడి నుంచి వెళ్ళి పోయారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JR. CIVIL JUDGE-CUM-V MM MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDIPALLY**
O.S.No. 24 OF 2026
Between:
Pothana Venkata Naga Lakshmi
...Plaintiff
AND
The Tahsildar/M.R.0 Ghatkesar Mandal Medchal-Malkajgiri District & another
....Defendants
To
Allconcerned ...DefendantNo.2
NOTICE
Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Komarasetti Bhanu, who died intestate on 23-12-2024 in respect of the suit schedule property and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble Court on 05.03.2026 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.
SUIT SCHEDULE PROPERTY
All that Open Plot No.92 South part, in Survey Nos.108,108/EE and 108/E, admeasuring 100 Sq.yards., or 83.61 Sq.mtrs., (Out of 150 Sq.yards.,) "TRICITY DEVELOPERS" situated at Ghatkesar Village and Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District and bounded by: North : South : East : West : Plot No.92 North part, Plot No.91, Plot No.105, 30' Wide Road,
//By Order of the Court//
Smt.**K. JYOTHI REDDY** Advocate
#Sainagar, Nagole Hyderabad
Mobile No.9848450885

**IN THE COURT OF THE HON'BLE XXVI ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.**
A.S.NO. 105 OF 2023
Between :
B. Prem Kumar Yadav
...Petitioner/Appellant
AND
J. Heran& Others
...Respondent/ Respondent
To,
1) Nagappa S/o Late Sharnaappa,
2) Shekhar S/o Kanthbai,
3) SureshS/o Kanthbai
4) Sangappa S/o Kanthbai,
5) Raj S/o Kanthbai,
6) Somappa, S/o Sharnaappa,
All R/o. 13-6-437/A/9, Balaji Nagar, Ring Road, Mehadipatnam, Hyderabad.
7) J. Mohan Lal, S/o Late Sri Karan,
8) J. Venkatesh, S/o Late Sri Karan,
Both R/oNear Water Tank, PotttiSriramulu Nagar, V.J. NagarColony, Hyderabad.
9) Smt. Geetha Bai, W/o Doraswamy,
10) Munni, W/o Kamalsingh,
11) J Swaroopa, D/o Late Sri Babaiah, R 9-11 are R/o H.No.13-6-249/1, Jafferguda,Karwan, Hyderabad.
...Respondents/Respondents
Take notice that the Appellant herein namely B. Prem Kumar Yadav has filed an Appealagainst the Judgment and Decree in O.S.No.229 of 2013before the Hon'ble Court and the same is posted to 27.2.2026 for your appearance. Hence you are hereby called upon to appear either in person or through Advocate on 27.2.2026 at 10:30 AM before the Hon'ble Court lest the matter would be decided as per law.
// By order of Court //
Place: Hyderabad.
Date : 23.01.2026
**M.VIDYA SAGAR,** Advocates
13-6-460/115, Maheshnagar,
Shivbagh, Gudimalkapur, Hyd.
Mobile No: 99480-46972

సూర్య
www.suryaa.com
బుధవారం
28 జనవరి 2026

# నియోజకవర్గంలోని అగ్రకుల నిరు పేదల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ

## ఫిబ్రవరి 23 ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా విజయవంతం చేయాలని పిలుపు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ఓసిజేఏసీఈడబ్ల్యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావును నియమించారు. మదినగూడలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి వినోద్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓసి జేఏసీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన సింహ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఓసీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులంతా ఏకమై ఓసి నిరుపేదల హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి ప్రాంతంలో అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కలిగిన వినోద్ రావును రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని తెలిపారు.వినోద్ రావు మాట్లాడుతూ, తాను 1986 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. ఎన్ఎస్‌యూఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశానన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో సేవలందించానని, సేవాదళ్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వైఎస్ఆర్ పాదయాత్రలో కీలక పాత్ర పోషించానని తెలిపారు.మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్‌గా ఆలయ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. తన పనితీరును గుర్తించి ఓసి జేఏసీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలతో పాటు శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిందని తెలిపారు.ఓసీల్లో కేవలం 10 శాతం మాత్రమే ఆర్థికంగా అభివృద్ధి చెందినవారని, మిగిలిన 90 శాతం మంది కష్టాల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల కారణంగా అగ్రకులాల్లోని నిరుపేద విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. విద్య, వైద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడిన ఓసి వర్గాల హక్కుల కోసం పోరాడతానని హామీ ఇచ్చారు.ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ఓసి జేఏసీ మహాధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్, సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ

## టీజీవో హైదరాబాద్ జిల్లా డైరీ ఆవిష్కరించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం 27-01-2026, మంగళవారం సాయంత్రం 3.00 గంటలకు, హైదరాబాద్, ఖైరతాబాద్?లోని ఎవీఔెూదీ పరిపాలనా భవనంలో జరిగినది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ.అబ్దుల్ ఖాదర్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఐఏఎస్ అధ్యక్షతన అధ్యక్షతన కె.అశోక్ రెడ్డి ఐ.ఏ.ఎస్, ఎం.డి, మయాంక్ మిట్టల్ ఐ.ఏ.ఎస్, ఈ.డి హెచ్ఎం డబ్ల్యు ఎస్ఎస్బి మరియు టి.జి.వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ. బి.శ్యామ్ చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్?కు కార్యాలయ భవనం కొరకు స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి పరిధిలో గృహ నిర్మాణ స్థలం కోరడం జరిగినది. రాష్ట్ర ఉద్యోగ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీం వెంటనే అమలు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేసారు.ఇట్టి కార్యక్రమంలో సెంట్రల్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.సహదేవ్, కోటాజీ, షౌకత్, లక్ష్మణ్ గార్లు, హైదరాబాద్ జిల్లా టి.జి.వో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ జి.ఆశన్న, ట్రెజరర్ మదుగూరి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు ఎస్.ఎంజుల రెడ్డి , సంయుక్త కార్యదర్శులు డాక్టర్.క్రొత్త విద్యా సాగర్, మంచాల రవిందర్, పి.పెరయ, డాక్టర్.సునీత జోషి, ఎం.డి. గౌస్, పబ్లికేషన్ సెక్రెటరీ శ్రవణ్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరీ, గోపాలకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులు టి.వి సరస్వతి, డాక్టర్.సాయిబాబా, బి .జ్యోతి, సి.జి.ఎం.చంద్రజ్యోతి, సిటీ, వివిధ జిల్లాల ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ యొక్క ప్రాథమిక సభ్యులందరూ కార్యక్రమానికి పాల్గొన్నారు.

# షేక్ పేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్



జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం షైక్ పేట డివిజన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షులు డి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ప్రీతి, జ్యోతి, సోనీ, రమేష్, బాలు, ముజీబ్, బాబురావు, రఘు, మక్బూల్, అనిత, ముఖేష్ మరియు ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గచ్చిబౌలిలో డ్రగ్స్ దందా బట్టబయలు

## ఎండీఎంఏ డ్రగ్స్‌తో పోలీసులకు పట్టుబడ్డ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మత్తు పదార్థాలకు బానిస గా మారి, చివరకు మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాల్లో పాల్గొంటూ పోలీసులకు చిక్కిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సాయికిరణ్ (28 సంవత్సరాలు) ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన సాయికిరణ్, బెంగళూరులో మత్తు పదార్థాలు కొనుగోలు చేసి హైదరాబాద్ నగరానికి తీసుకువచ్చి అక్రమంగా విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది.ఈ సమాచారం ఆధారంగా, మాదాపూర్ జోన్ ఎస్.ఓ.టి. పోలీసులు మంగళవారం గచ్చిబౌలి కేశవ్ నగర్ ప్రాంతంలో దాడులు నిర్వహించి, అక్కడ నివాసం ఉంటున్న నిందితుడు సాయికిరణ్‌ను అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి సుమారు రూ. 1,30,000/- విలువైన 11 గ్రాముల ఎండీఎంఏ () మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.మాదాపూర్ జోన్ ఎస్.ఓ.టి. పోలీసులు నిందితుడిని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు పంపించారు.

# హనుమాన్ నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి హనుమాన్ నగర్ లో గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ హబీబుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భం గా మదర్సా విద్యార్థులకు, స్థానికులకు ఆయ న, 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూరి అబ్రారీ స్కూల్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అల్హాజ్ అబ్రరుల్లా షా నూన్, జామియా అన్వర్ ఇ హిదా యత్ వ్యవస్థాపకుడు మొహమ్మద్ జావీద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యనందరావు, ఉస్మాన్, షరీఫ్, వంశీ, అబ్దుల్ ఖాజాపాషా, గౌస్ పాషా, మొహమ్మద్ సజ్జాద్, లియాఖత్ అలీ, కిరణ్, సాధిక్, అక్బర్, బాబు, సాదిక్, నవాబ్, అలీమ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరికి చెందిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, వారి కుటుంబ సభ్యులు మంగళవారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బరిగెల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తల్లుల దీవెనలతో అంతా మంచే జరగాలని, తన కుటుంబంతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర గణతంత్ర వేడుకల్లో మెరిసిన శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌరవ వందనం సమర్పించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్



జూబ్లీహిల్స్ (మేజర్ న్యూస్): భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరేడ్‌లో జూబ్లీహిల్స్ పరిధిలోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాలలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ అధికారిక వేడుకల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ముఖ్యమంత్రికి గౌరవ వందనం: పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు క్రమశిక్షణతో కవాతు చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర స్థాయి అధికారిక కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి సమక్షంలో ప్రతిభ కనబరిచే అరుదైన అవకాశం దక్కడంపై విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.మాకు ఎంతో గర్వకారణం - చైర్‌పర్సన్ శిరీష శంకర్: ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ శిరీష శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి గణతంత్ర వేడుకల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఇంత అరుదైన మరియు గౌరవప్రదమైన అవకాశం మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లభించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించడానికి ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా : మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్







కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఒకే నేషన్ ఒకే రేషన్ కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని, ఆ తరహాలో రాష్ట్రాలను సంయుక్తపరిచి ముందుకు సాగే విధంగా ప్రధాని మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.మంగళవారం సాగర్ రోడ్ లోని కేకే గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డీలర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతర సేవలందించేది రేషన్ డీలర్ లేనని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం న్యాయం చెయ్యాలని అన్నారు. నగరాలు గ్రామాలు పట్టణాలలో ప్రజలతో సంబంధాలు ఏర్పరచుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో భాగమైన రేషన్ ను ప్రతి నెల క్రమం తప్పకుండా అందించడంలో డీలర్ల పాత్ర కీలకమైందన్నారు. రాష్ట్రంలో సుమారు 17వేల 2 వందల మంది డీలర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేవలం ఉపాధిలో భాగంగానే రేషన్ షాపుల ద్వారా సేవలందిస్తున్నామని,వారిలో ఎక్కువ శాతం నిరుపేద లేనని, నెలవారి షాపులకు అద్దెలు కట్టలేని పరిస్థితి నెలకొందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం అందించే కమిషన్ ఒక్కొక్కచోట మూడు నెలలు,ఆరు నెలలకు, 9 నెలల వరకు కూడా అందని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ సంగం నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గత గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కాలంలో రేషన్ డీలర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరింపజేసి వారు ఆనందంగా ప్రజలకు సేవలు అందించే వెస్సలు బాటు కల్పించినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పరిష్కరించ బడే విధంగా కృషి చేస్తారని ఎంపీ ఈటెల హామీ ఇచ్చారు. రేషన్ డీలర్ల పట్ల ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం చూపడం లేదని విమర్శించారు. రేషన్ డీలర్లు చేసిన తొమ్మిది డిమాండ్లలో అన్నింటినీ ఒకేసారి నెరవేర్చడం సాధ్యం కాకపోయినా, కనీసం ఐదు నుంచి ఆరు డిమాండ్లను తప్పకుండా అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. డీలర్లకు కమిషన్లు పెంచాలని, నెలసరి విధానంలో జీతాలు చెల్లించే వ్యవస్థను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రతి కుటుంబంలో ఒక్క వ్యక్తికి ఐదు కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక్క మాత్రమే ఇస్తోందని ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులుకోకొండ వైకుంఠం మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం

పరిధిలో రేషన్ డీలర్ ఏ కారణంతో మృతి చెందిన, ఆకుటుంబానికి తనవంతు సహాయంఅందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు నైకోటి రాజు, జనరల్ సెక్రటరీ ఆవులాసంజీవ రెడ్డి, కోశాధికారి పారేపల్లి నాగరాజు, రంగారెడ్డి జిల్లాబీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సామ రంగారెడ్డి.హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ పాలొన్నారు.

# ఫిబ్రవరి 23న ఓసీల చలో ఢిల్లీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వచ్చేనెల 23న జాతీయ ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సమస్యలపై మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాడిశెట్టి పశుపతి గుప్త లతో కలిసి జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి మాట్లాడారు. ఓసీల సమస్యల పరిష్కారానికి జాతీయస్థాయిలో జాతీయ కమిషన్ ఏర్పాటు, ఉద్యోగాల్లో వయోపరిమితి సడలింపు, చిన్న సన్న కారు రైతుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. రైతు బీమా కున్న 59 ఏళ్ల వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, 50 శాతం లోపల ఉన్న రిజర్వేషన్లలో ఓసీలకు కూడా వాటా ఇవ్వాలని, ఓసీలకు చెందిన బ్యాక్లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ఉదయం 10 గంటల నుంచి ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఉన్న అగ్రకులాల ప్రజలంతా పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహా ధర్నా పోస్టర్ నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఓసి జేఏసీ నేతలు కోల్ పూరి రమేష్, వెంకవల్లి సోమయ్య గుప్తా, నాచం ప్రభాకర్ గుప్తా, గణేకుల రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్‌లో దోమల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

**- నాచారం: దోమల నివారణకు స్పెషల్ ఫాగింగ్ డ్రైవ్**



ఉప్పల్, జనవరి 27(సూర్య మేజర్ న్యూస్):నాచారం డివిజన్‌లో దోమల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ ఫాగింగ్ డ్రైవ్ నిర్వహించారు.డివిజన్‌లోని ప్రతి వీధి, ప్రతి ఇంటి వరకు దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఇందుకోసం మూడు పెద్ద ఫాగింగ్ మిషిన్లు, నాలుగు చిన్న మిషిన్లను వినియోగించి మూలమూలకు ఫాగింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విటల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, మార్కెట్ లక్ష్మణ్, రహీం భాయ్, బిలాల్తో పాటు ఎంటమాలజీ సూపర్వైజర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.దోమల కారణంగా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు.

# అభివృద్ధికి చిరునామాగా కంచి మహేందర్ - స్వంత నిధులతో తాగునీటి సమస్యకు పరిష్కారం



ఫతేనగర్, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా కంచి మహేందర్ మరోసారి తన ప్రత్యేకతను నిరూపించారు. ఫతేనగర్ పరిధిలోని ఎల్‌బీఎస్ నగర్ ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను స్వయంగా గుర్తించి, తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న నీటి కొరతతో పాటు ఇతర సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ఆలస్యం చేయకుండా రైల్వే ట్రాక్ సమీపంలోని ప్రాంతంలో బోరు ఏర్పాటు పనులను ప్రారంభించించారు. ఈ బోరు పనులను పూర్తిగా తన స్వంత నిధులతో చేపట్టడం, ఆయన సేవా భావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బాలేశ్‌తో పాటు ఎల్‌బీఎస్ నగర్‌కు చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు. ఏళ్లుగా తాగునీటి ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న తమకు తక్షణ పరిష్కారం లభించడంతో, స్థానికులు కంచి మహేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందిస్తూ, మాటలకే పరిమితం కాకుండా చర్యల్లో చూపించే నాయకత్వం కంచి మహేందర్‌ను ప్రజలకు మరింత దగ్గర చేస్తోందని స్థానికులు పేర్కొన్నారు. ఫతేనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న కృషి ఆదర్శప్రాయమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆదర్శ్ నగర్ నూతన కమిటీ ఎన్నిక

**గణతంత్ర దినోత్సవ వేడుకలో కాలనీవాసుల ఉత్సాహం**



ఉప్పల్, జనవరి 27 (సూర్య మేజర్ న్యూస్): ఆదర్శ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సా హంగా జరుపుకున్నారు.వేడుకల అనంతరం కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు సమావేశమై నూతన కమిటీ ఎన్నికపై చర్చలు జరిపారు. ఎన్నికల అధికారిగా పోరెడ్డి అంజిరెడ్డి వ్యవహ రిం చారు. ఈ సమావేశంలో చాడ రాజా రెడ్డి అధ్యక్షుడిగా, పల్లె నర్సింగ్ రావు ప్రధాన కార్యదర్శిగా, ఆకిటి బాల్ రెడ్డి, చింతల అంజయ్య ఉపాధ్యక్షులుగా, పసునూరి తిరుపతిరెడ్డి కోశాధికారిగా, యాట వెంకటేష్, పాక సరస్వతి జాయింట్ సెక్రటరీలుగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే శ్రీ శివ సాయి మందిరం కోసం కూడా ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రోండ్ల పద్మా రెడ్డి చైర్మన్‌గా, లెల్ల పాటి రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, మెట్టు ప్రభాకర్ రెడ్డి కోశాధికారిగా, ఎద్దు బిక్షపతి, బైరోజి శ్రీనివాస్ వైస్ చైర్మన్‌లుగా, కాయితీ అనురాధ, లెల్ల పాటి సబిత, చాడ సుధారాణి, మొట్టు గీత జాయింట్ సెక్రటరీలుగా నియమితులయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: నూతన సంవత్సర క్యాలెండర్ను ఎల్బీనగర్ డిసిపి అనురాధ మంగళవారం ఆవిష్కరించారు. డిసిపి ఆఫీస్ లో అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసిపి కృష్ణయ్య, చైతన్యపురి సిఐ సైదులుతో కలిసి సూర్య పత్రిక క్యాలెండర్ను విడుదల చేశారు.

# మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ కాలనీలో సోమవారం 77 వ గణతంత్ర వేడుకలు కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కాలనీలోని డి-110, వెల్ఫేర్ ఆఫీస్ బిల్డింగ్ వద్ద జరిగిన ఈ వేడుకల్లో గౌర వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) మందగిరి బలరాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్రం అంటే కేవలం ఒక రోజుకు పరిమితం కాకుండా, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను తన జీవితంలో అమలు చేయడమే నిజమైన గణతంత్ర భావన అని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి రాజ్యాంగ మూల సూత్రాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులను స్మరించుకుంటూ, వారి త్యాగాల వల్లనే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కాలనీ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి నివాసి భాగస్వామి కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం బలరాములును సంక్షేమ సమితి వారు సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ వేడుకల్లో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ఇంచార్జి సెక్రటరీ సి.హనుమంతరావు, ఇంచార్జి ప్రెసిడెంట్ సీహెచ్.గంగారెడ్డి, కోశాధికారి కె.సుగుణ, ఇతర కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉస్మానియా వైస్ ఛాన్స్‌లర్ తన వైఖరిని మార్చుకోవాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉస్మానియా వందేళ్ల చరిత్రలో బలహీన వర్గాలకు దక్కని వైస్ ఛాన్సలర్ పదవి ప్రొ. కుమార్ కు దక్కిందని, ఆయన తన తోటి సహచర ప్రొఫెసర్ల పై కక్షపూరిత వైఖరిని అవలంబించకుండా, ఔటా అధ్యక్షుడు ప్రొ మనోహర్ పై సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలని బీసీ జేఏసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ( ఔ టా) ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా శోభన్, బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడారు. యూనివర్సిటీలో నిర్వహించిన కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ (సి ఏ ఎస్) ఇంటర్వ్యూలలో అన్ని అర్హతలు ఉన్న 47 మంది అధ్యాపకులను తిరస్కరించడం తగదని అన్నారు. జాతి దృక్పథంతో హక్కుల్లో భాగంగా నీకు విసి పదవి వచ్చిందని చెప్పారు. పదవి వచ్చేందుకు మద్దతుగా నిలిచిన వర్గాలే నీపై తిరుగుబాటు చేస్తాయని హెచ్చరించారు. వైఖరి మార్చుకోవాలని, ఉస్మానియా గడ్డపై పగలు ప్రతీకారాలు ఉండకూడదని హితోపదేశం చేశారు. ప్రొఫెసర్ల వ్యవస్థను నవ్వుల పాలు చేయొద్దని కోరారు. నియంతృత్వ పోకడలను మార్చుకొని నీకున్న అధికారంతో ఉస్మానియాను ప్రపంచ యూనివర్సిటీగా మార్చాలని కోరారు. కాంట్రాక్టు, పార్ట్ టైం లెక్చరర్లను, ఖాళీగా ఉన్న1800 టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు కృషి చేయాలని తెలిపారు . అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ఔటా నేతలు చేస్తున్న నిరసనకు బిజెపి ప్రభుత్వం మద్దతు ఇస్తుందని అన్నారు. ప్రొఫెసర్ మనోహర్ పై సస్పెండ్ విధించడం దారుణమని, వెంటనే ఎత్తేయకుంటే ధర్నాకు పూనుకుంటామని హెచ్చరించారు. ఇందిరా శోభన్ మాట్లాడుతూ సీట్లో కూర్చొగానే నేపథ్యం మర్చిపోవద్దన్నారు. నీ నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం బదనామవుతుందని చెప్పారు. ఇంటర్వ్యూలలో అవినీతి లేకుంటే ప్రొఫెసర్ మనోహర్ ను ఎలా సస్పెండ్ చేస్తావని నిలదీశారు. ఈ సమావేశంలో ఔటా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఇతర ప్రొఫెసర్లు, బీసీ నేతలు గుజ్జ సత్యం, రామ్ కోటి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం రోజు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన సామాజిక కార్యకర్త చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ రక్తహీనతతో బాధపడుతున్న మాదగోని శోభకు అత్యవసరంగా రక్తం అందించి ప్రశంసలందుకున్నాడు. అభినవ్ అర్థోపెడిక్ ఆసుపత్రిలో మాదగోని శోభ హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 5 శాతం మాత్రమే ఉండడంతో వైద్యులు తక్షణమే 20 యూనిట్ల రక్తం అవసరమని సూచించారు. ఈ విషయమై మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చేపూరి శంకర్ డాక్టర్ వేణుగోపాల్ పాలకుర్తితో సంప్రదించగాఅత్యవసరంగా రక్తం కావాలన్నారు. స్పందించిన చేపూరి శంకర్ వెంటనే రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్ నుంచి ఉచితంగా రక్తాన్ని అందించి బాధితురాలి ప్రాణాలను కాపాడారు. ఆపద కాలంలో రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇటువంటి పరిస్థితులు రాకుండా తలసేమియా బాధితుల కోసం తమ సొసైటీ నిరంతరం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తు అనేక మంది ప్రాణాలు కాపాడుతోందని ఈ సందర్భంగా శంకర్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వైద్య బృందం పాల్గొన్నారు.



# జవహర్‌నగర్ మజీద్ గడ్డలో ఘనంగా గణతంత్ర వేడుకలు




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జవహర్ నగర్ మజీద్ గడ్డలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ మహ్మద్ మఖ్బూల్ (ఇబ్రహీం) ఆధ్వర్యంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహ్మద్ మఖ్బూల్ భాయ్ మాట్లాడుతూ ప్రతి పౌరునికీ రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందజేసిందన్నారు. అదేవిధంగా రాజ్యాంగ విలువలను కాపాడినప్పుడే దేశ భవిష్యత్తు పటిష్టంగా ఉంటుందన్నారు. వేడుకల్లో పార్టీ నాయకులు అబ్దుల్ జబ్బార్, అజహర్, ఇమ్మానుయేల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జీవితంలో ప్రతిరోజు కొత్తగా ప్రారంభమవుతుందనీ , ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అప్?డేట్ చేసుకోవాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ అన్నారు. కొత్త దృక్పథంతో ముందుకు సాగితే విజయం ఖచ్చితంగా ఉంటుందన్నారు. మంగళవారం అగర్వాల్ సమాజ్ బాంకెట్ హాల్ నిర్వహించిన వ్యాపారంపై ఉపన్యాసంలో ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ సోను శర్మ మాట్లాడుతూ ఒకరి వ్యాపారం, పనిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. జీవితంలో ముందుకు సాగండి. ఈ ఆలోచన మిమ్మల్ని జీవితంలో ముందుకు తీసుకెళుతుంది. ప్రతిరోజూ జీవితంలో కొత్త ప్రారంభం సున్నా నుండి ప్రారంభమవుతుంది. జీవితంలో విజయం సాధించడానికి మూడు ముఖ్యమైన విషయాలు ఉన్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో బాంక్వెట్? హాల్? అధ్యక్షుడు నవీన్? అగర్వాల్?, ఉపాధ్యక్షుడు సూర్యక్రమ్? గుప్తా, మంత్రి ఆశిష్? దోచానియా, సహ మంత్రి దినేష్? అగర్వాల్?, కోశాధికారి రాజేంద్ర కుమార్? అగర్వాల్?, పదవీకాలం ముగిసిన అధ్యక్షుడు రాకేష్? జలన్?, నితిన్? అగర్వాల్?, రితేష్? అగర్వాల్?, ప్రేమ్? అగర్వాల్?, అమిత్? అగర్వాల్?, అగర్వాల్ సమాజ్ వివిధ శాఖల ఆఫీస్ బేరర్లు సభ్యులు మద్దతు అందించారు.

# ఫిబ్రవరిలో బీఎంఎస్ మహాసభలు!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః భారతీయ మజ్దూర్ సంఘ్ ఆల్ ఇండియా మహాసభలు ఫిబ్రవరి 6, 7, 8 మూడురోజుల పాటు ఒడిస్సా పూరి నగరంలో నిర్వహించడం జరుగుతుందని జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.మల్లేశం పేర్కొన్నారు. 2500మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్.మల్లేశం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మికులకు సాంఘిక భద్రత కల్పించాలని బీఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంరెడ్డి డిమాండ్ చేసారు.మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బీఎంఎస్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.జీహెచ్ఎంసీ బీఎంఎస్ ప్రధానకార్యదర్శి టి.కృష్ణ పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధి – ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేయనున్న సి.సి రోడ్ల పనులకు మంగళవారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని వైదేహినగర్‌లో 83 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ - 1 లో 19.50 లక్షల రూపాయల తో సిసి రోడ్డు, శ్రీపురం కాలనీలో 37 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న సి.సి రోడ్ల ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని మెజారిటీ కాలనీలలో రోడ్ల అభివృద్ధి చేశామని మిగిలిన శివారు కాలనీలలో కూడా త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి, కాలనీలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీ పురం కాలనీ అధ్యక్షులు ముత్యంరావు, మాజీ అధ్యక్షులు పద్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విఠల్‌రెడ్డి, చంద్రయ్య, పురుషోత్తమ్‌రెడ్డి, శిరీష, దయాకర్,దామోదర్‌రావు, శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరహరి, నరేష్, భరద్వాజ్, పర్వతాలు, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రావు, నరసింహారెడ్డి, సరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిషన్‌రావు, శివరామప్రసాద్, కోటేష్, బిజెపి నాయకులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ.. దేశానికే ఎలక్ట్రిక్ వాహన హబ్ : ఎనర్జీ సెక్రెటరీ నవీన్ మిట్టల్

- దేశంలోనే తొలిసారిగా బ్యాటరీ సస్టైనబిలిటీ ఇంజనీర్ కోర్సు ప్రారంభం

- గచ్చిబౌలి ఈఎస్సీఐలో కోర్స్ మెటీరియల్ విడుదల చేసిన నవీన్ మిట్టల్









హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వెహికల్స్ హబ్ గాను, హైదరాబాద్ ఒక రాజధాని కేంద్రంగా మారే అవకాశాలున్నాయని రాష్ట్ర ఎనర్జీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ సస్టైనబిలిటీ ఇంజనీర్ కోర్సును ప్రవేశపెట్టిన గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నవీన్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరై, కోర్సుకు సంబంధించిన మెటీరియల్ ను విడుదల చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ. వి. రెవల్యూషన్ ఇప్పటికే ప్రారంభమైందని, నూతన మార్పులను ప్రజలు స్వాగతించాలన్నారు. ఇప్పటికే వందలాది ఎలక్ట్రిక్ బస్సులు, వేలాది ఎలక్ట్రిక్ కార్లు రోడ్లమీద నిత్యం పరుగులుపెడుతున్నాయని, ఎక్కువ మైలేజ్, తక్కువ మెయింటెనెన్సు, ఎకో ఫ్రెండ్లీ లాభాలున్న ఎలక్ట్రిక్ వెహికల్స్ మాత్రమే రాబోయే రోజుల్లో రోడ్లమీద పరుగులు పెడతాయన్నారు. ఇన్నాళ్లుగా మనం పెట్రోలియం ఆధారంగా నడుస్తున్న వెహికల్స్ మాత్రమే వాడుతున్నామని, ఇందుకోసం ఇతర దేశాల నుండి బిలియన్ల కొద్ది లీటర్ల పెట్రోలియంను దిగుమతి చేసుకుంటున్నామని, అంతర్జాతీయ పరిస్థితులు మారినప్పుడల్లా పెట్రోలియం ఉత్పత్తులపై పడే భారం దేశ ఆర్థిక వ్యవస్థ కు పెనుభారంగా ఉంటుందని, సోలార్ ఎనర్జీతోనే ఏర్పడే ఎలక్ట్రిక్ ఎనర్జీ కూడా ఉపయోగించుకున్నపుడుప్రక్రుతి పర్యావరణం కాపాడుకున్న వాళ్లమవుతామన్నారు రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వెహికల్స్ ను మాత్రమే మనం అలవాటు చేసుకోవాలన్నారుసమావేశంలో పాల్గొన్న కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ... మినిస్ట్రీ ఆఫ్ స్కిల్స్ ఇండియా, నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సహకారంతో ఎలక్ట్రిక్ బాటరీ సస్టైనబిలిటీ ఇంజనీర్ కోర్సు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో ప్రవేశపెట్టామని, 18 నుండి 45 ఏళ్లలోపు బి.టెక్ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కెమికల్, ఎన్విరాన్మెంట్ లో డిగ్రీ లేదా ఫైనల్ ఇయర్ లో వున్నవారు ఈ కోర్సు చేయడానికి అర్హులని, క్లాస్ రూమ్ మెథడ్ లో వుండే ఈ ట్రైనింగ్ లో 150 గంటలు థియరీ, 330 గంటలు ప్రాక్టికల్స్ , 120 గంటలు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ఉంటుందన్నారు. నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్ వర్క్ లెవెల్ 6 కోర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా తో సమానమైనదని, కేవలం 20 వేల రూపాయల ఫీజుతో ఈ కోర్స్ లో చేరవచ్చని, అన్ని ఎలక్ట్రిక్ వెహికల్స్ కు బ్యాటరీ తప్పనిసరి కాబట్టి బ్యాటరీ టైప్స్, టెక్నాలజీస్, రీ సైక్లింగ్, బ్యాటరీ సేఫ్టీ, కార్బన్ క్రెడిట్ విధానాలు మొదలైనవన్నీ ఈ కోర్సులో ఉంటాయన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో కోర్సు వివరాల గురించి తెలుసుకోవచ్చారన్నారు. భారత ప్రధానమంత్రి ఆశించిన వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో సుస్థిర అభివృద్ధిలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ఇలాంటి లేటెస్ట్ కోర్సులను ప్రవేశపెట్టడం ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ గర్వకారణమని ఐ ఈ ఐ ప్రెసిడెంట్ ఎలెక్ట్ మనీష్ మహేంద్ర కొఠారి, ప్రెసిడెంట్ విబి. సింగ్, పూర్వ ప్రెసిడెంట్ డాక్టర్ రంగనాథ్, సెక్రెటరీ అండ్ డైరెక్టర్ జనరల్ మోహన్ జీత్ సింగ్ స్యాలి అన్నారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సెల్ పి సాయికిశోర్ ఈ కోర్సు నిర్వహణ ఇంచార్జి గా వ్యవహరిస్తారు. వాసవీ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టరో వేంకటేశం కూడా సమావేశంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో సీఎంఆర్ , గోకరాజు రంగరాజు, ఎం.ఎస్.వి.ఆర్ , సెయిట్ పీటర్స్, విశ్వేశ్వరయ్య, అనురాగ్, విద్యాజ్యోతి, లార్డ్స్ ఇనిస్టిట్యూట్, ఆదిత్య, మహాత్మా గాంధీ , జె.బి. ఇనిస్టిట్యూట్, మెథడిస్ట్ తదితర ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్కీ సిబ్బంది, పలువురు హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ హాజరైనారు. విద్యాసాగర్ వందన సమర్పణ చేసారు.

## చట్ట ఉల్లంఘన తగదు : డాక్టర్ అర్షియా సేథి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:; చట్టాలను గౌరవిస్తే అవే మనకు చట్టపరమైన రక్షణను కల్పిస్తాయని, చట్ట ఉల్లంఘన తగదని ఫుల్‌బ్రైట్ ఫెలో డాక్టర్ అర్షియా సేథి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో 'మౌనాన్ని వీడడం: నేటి భారతదేశంలో కళలు, చట్టం' అంశంపై ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మేధో సంపత్తి హక్కులు (ఐపీఆర్), కాపీరైట్, ట్రేడ్‌మార్కులు, పైరసీపై అవగాహన కల్పించారు. 1957 కాపీరైట్ చట్టం, 2012 సవరణలను వివరిస్తూ,సృజనాత్మక కృషికి చట్టపరమైన రక్షణ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఏ కళారూపంపై ఎవరికీ గుత్తాధిపత్య హక్కు ఉండదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ముషీరాబాద్ రెండు సర్కిల్‌గా విభజన..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :

ముషీరాబాద్ నియోజకవర్గంలో విభజన పూర్తయిన నేపథ్యంలో ఏర్పడ్డ డివిజన్ వివరాలు గాంధీనగర్ (165) కవాడిగూడ (166) బాకారం (167) బోలక్పూర్ (168) అడిక్మెట్ (163) బాగ్ లింగంపల్లి (164) ముషీరాబాద్(169) రాంనగర్(170) బాపూజీ నగర్(171)

మొత్తం తొమ్మిది డివిజన్లుగా విభజించారు. ముషీరాబాద్ సర్కిల్ రెండుగా విభజించారు.. ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోకి రాంనగర్ అడిగిమెట్ ముషీరాబాద్ బాపూజీ నగర్ బాగిలింగంపల్లి డివిజన్లు వస్తాయి కొత్తగా ఏర్పాటు చేసిన కవాడిగూడ సర్కిల్ పరిధిలోకి గాంధీనగర్ కవాడిగూడ బాకారం భోలక్పూర్ డివిజన్లతోపాటు సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని పద్మారావు నగర్ బన్సీలాల్ పేట రామ్ గోపాల్పేటలతో కవాడిగూడ సర్కిల్ ఏర్పాటు చేశారు

# నారాయణగూడలో ప్రమాదం అంచున నడుస్తున్న పలు కళాశాలలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నగరంలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల్లో వరుసగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ భవనాలు వివిధ రకాల వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం తో ఫర్నిచర్ కాలడం, ఒకరిద్దరూ మరణించడం జరుగుతుంది. కానీ విద్యాశాఖ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా రెంట్లు తక్కువని, విద్యాసంస్థ నడపడానికి పనికిరాని భవనాల్లో పలు కళాశాలలు ప్రస్తుతం నడుస్తున్నాయి. వందల మంది విద్యార్థులతో ప్రమాదం అంచున కళాశాలలు నడుస్తున్న.. విద్యాశాఖ పట్టించుకోవడం లేదు. హిమాయత్ నగర్ , నారాయణగూడ ప్రాంతంలోని పలు కళాశాలలు ప్రమాదకర రీతిలో ఉన్న భవనాలలో నడుస్తున్నాయి. విద్యాశాఖ రూల్స్ ప్రకారం కమర్షియల్, రెసిడెన్షియల్ భవనాల్లో కళాశాలలు నడపకూడదు. కానీ అద్దెలు తక్కువని ప్రమాదకర రీతిలో ఉన్న ఈ భవనాలనే ఎంచుకొని , ఇరుకు గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొందరు యాజమాన్యాలు గ్రౌండ్ ఫ్లోర్ లో రెస్టారెంట్లు, స్విగ్గి జొమాటో కిచెన్లు .. పై అంతస్తుల్లో నివాస సముదాయంతో కూడి, మొదటి అంతస్తులో ప్రమాదం అంచున కళాశాలను నడుపుతున్నారు. ఈ విధానంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రెస్టారెంట్ల లో అగ్నిప్రమాదం జరిగిన, లేదా పై అంతస్తులు ఉన్న నివాస భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగిన మధ్యన నడుస్తున్న విద్యాసంస్థలోని పిల్లలు ఎలా బయటపడతారు. విద్యాసంస్థ నడుస్తున్న భవనాలకు విద్యార్థులు వెళ్లేందుకు వచ్చేందుకు రెండు మార్గాల్లో మెట్లు ఉండాలి. కానీ వీటికి మాత్రం వన్ వేలో మాత్రమే మెట్లు ఉండి, పోవడం రావడం ఈమెట్ల ద్వారానే జరగాలి. కొందరు యాజమాన్యాలు మెట్ల సముదాయం లేక, ఇనుముతో చేసిన స్టాండ్లతో మెట్లను ఏర్పాటు చేసుకొని విద్యాసంస్థలు నడుపుతున్నారు. పార్కింగ్ సదుపాయం, అమ్మాయిల రక్షణకు సీసీ కెమెరాలు కూడా ఉండని కళాశాలలు ఎన్నో ఉన్నాయి.

ఈ విధంగా దశాబ్దాల కాలంగా ఈ కళాశాలలు నడుస్తున్నాయి. తనిఖీలకు వచ్చిన విద్యాశాఖ అధికారులు లంచాలకు అలవాటు పడి ఇటువంటి కళాశాలలను చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. కానీ రెండు రోజుల క్రితం నాంపల్లి లో బచ్చన్ ఫర్నిచర్ భవన్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం, గతంలో రూబీ, దక్కన్ మాల్లో జరిగిన అగ్ని ప్రమాదాల్లో బయటకు వచ్చేందుకు వీలు లేక పౌరులు మరణించిన సంగతి తెలిసిందే. కనుక విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ప్రాణ రక్షణ కోసం అవసరమైతే ఆ కళాశాలలను మూసివేయాలి. సంబంధిత విద్యార్థులను సురక్షిత కళాశాలలో చేర్చాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకునే బదులు, ముందుగానే మేల్కొంటే వందల మంది విద్యార్థుల ప్రాణాలను విద్యాశాఖ కాపాడవచ్చు. ఈ కళాశాలల జిహెచ్ఎంసి అనుమతులు, పోలీసు, విద్యాశాఖ అనుమతులను అధికారులు తనిఖీ చేయాలి. లేకుంటే విద్యార్థుల ప్రాణాలు దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారే ప్రమాదం ఉన్నది.



తేజ సాగర్, ఏబీవీపీ విద్యానగర్ జిల్లా కన్వీనర్ : నిబంధనలకు విరుద్ధమైన భవనాల్లో నడుస్తున్న విద్యాసంస్థలపై అధికారులు నిర్లక్ష్య ధోరణి తీవ్ర కండనీయం. ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వందలాది మంది విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది. విరుద్ధంగా ఉన్న కళాశాలలను రద్దు చేయాలి. అగ్నిమాపక నిబంధనలను పాటించని కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి. సురక్షిత భవనాల్లో తరగతులు నిర్వహించేలా అధికారులు ఆదేశాలు జారీ చేయాలి. విద్యాశాఖ మంత్రిగా సీఎం




ఉన్నందున జరగబోయే ఘటనలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుంది. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ఏబీవీపీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.



# మహాత్మాగాంధీ వర్ధంతి ఏర్పాట్లకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలకు కావల్సిన ఏర్పాట్లు ఎంతో పకడ్బందిగా చేపట్టాలని,అందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి,ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం లంగర్‌హౌజ్ లోని బాపూఘాట్‌ను జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతోకల్సి సందర్శించి,అక్కడ చేపడుతున్న ఏర్పాట్ల పనులను పరిశీలించారు. అంతేగాక బాపూజీ సమాధి,సెంట్రల్ మ్యూజియం హాల్,గాంధీ విగ్రహంవద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో శాఖలవారిగా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ జనవరి,30వ తేదిన గాంధీ వర్ధంతి రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,పలువురు రాష్ట్ర మంత్రులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,శాసన సభ్యులు,ఉన్నతాధికారులు బాపూఘాట్‌ను సందర్శించి, మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులు అర్పిస్తారని ఆమె తెలిపారు. బాపూఘాట్‌లో రిసెప్షన్,బాపూ సమాధి,సెంట్రల్ మ్యూజియం హాల్‌లో శ్రద్ధాంజలి కార్యక్రమంతోపాటు గాంధీ విగ్రహంవద్ద రెండు నిమిషాలు మౌనం పాటించాల్సి ఉన్నందున,ఏర్పాట్లను ఎంతో పటిష్టంగా చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు ప్రొటోకాల్‌ను తప్పకుండా పాటించాలని, విద్యా శాఖ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు వస్తారని,వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆమె సూచించారు. వర్ధంతి రోజున నిరంతరం విద్యుత్ ఉండాలని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను ఏర్పాటు చేయాలని,సౌండ్ సిస్టమ్‌లో రీ సౌండ్ ఉండకుండా చూడాలన్నారు. రెండు మెడికల్ శిబిరాలనుకూడ ఏర్పాటు చేసి,అంబులెన్స్‌నుకూడ అందుబాటులో ఉంచాలని ఆమె ఆదేశించారు. బాపూఘాట్‌లోని రెండు ప్రవేశ ద్వారాలవద్ద పోలీస్ బందోబస్తుకూడా ఉండాలని, ఇక్కడికివచ్చే వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య,డి.సి.పి. వేణుగోపాల్‌రెడ్డి, ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్, డి.ఎం.హెచ్.ఒ.డా. వెంకటి, తోపాటు ఉద్యానవన శాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్.అండ్ బి. ఈ.ఈ. మనోహర్, బల్దియా ఈ.ఈ. లాల్‌సింగ్, టూరిజం శాఖ అధికారి అజయ్,ఫైర్ అధికారి భానుప్రసాద్, ఉధ్యాన,విద్యుత్,ఫైర్,ఎలక్ట్రిసిటీ,పోలీస్,టూరిజం,పోలీస్, బల్దియా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని చాటాలి : డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆటల్లో గెలుపోటములు సహజం అని..వాటిని పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. మంగళవారం జరిగిన కెవిఎస్ రామశర్మ మెమోరియల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధన చేయడం ముఖ్యమన్నారు.పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. గెలుపుతో మురిసిపోవద్దని, ఓటమితో కృంగిపోవద్దని సూచించారు.జీవితంలో వచ్చే ఆటుపోట్లను ఎదురించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతాయన్నారు.అంతేకాకుండా స్నేహభావం కూడా పెరుగుతుందన్నారు.కాబట్టి యువత చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ పెట్టాలన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీనిచ్చారు.రాష్ట్రంలో క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు.అందులో భాగంగా క్రీడా యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఐత చిరంజీవి,ఆంటోని,సెల్వరాజ్,నాయకులు పాండు గౌడ్,నారాయణ,కృష్ణ ముదిరాజ్, మహేశ్ తదితరులున్నారు.


# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల పిలుపు



మియాపూర్,మేజర్ న్యూస్ : అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12, 2026న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.తెలంగాణలో జీహెచ్‌ఎంసీ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల వంటి ఎన్నికల హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం తమ ధ్యేయమని చెప్పిన ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.నిరుద్యోగం పెరుగుతున్న కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని, కార్పొరేట్ దోపిడీ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.అదేవిధంగా ఫిబ్రవరి 12న తుక్కుగూడలో లక్ష్మీ గార్డెన్‌లో కార్మిక సంఘాల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇంటికోసం మస్తాన్‌రెడ్డికి వినతి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని గాయత్రీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి తెలిపారు. జిహెచ్‌ఎంసి పరిధిలో త్వరలోనే లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. శ్రీ వివేకానంద నగర్ కాలనీకి చెందిన అప్పారావు మస్తాన్ రెడ్డిని కలిసి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మరియు కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ సార్థ్యంలో అందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పాటుపడే వ్యక్తులను ఎన్నుకోవాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 30న జరిగే తెలంగాణ న్యాయవాదుల బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సామాజిక న్యాయం కోసం పాటుపడే వ్యక్తులను ఎన్నుకోవాలని లాయర్స్ ఫోరం నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ ప్రెస్క్లబ్లో నేషనల్ సమతా లాయర్స్ ఆర్గనైజేషన్, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, లాయర్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ సామల రవీందర్, నేషనల్ సమతా లాయర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పుట్ట పద్మారావులు మాట్లాడుతూ, రాష్ట్రంలో జరగబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున 203 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని అన్నారు. ఇందులో బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని చైర్మన్ గా ఎన్నుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 25 మంది బార్ కౌన్సిల్ సభ్యుల్లో, కేవలం ఒక్కరు మాత్రమే బలహీన వర్గానికి చెందిన వారు ఉండేవారు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తమ ఆర్గనైజేషన్ చేసిన పోరాటాల కారణంగా పదిమంది సభ్యులకు చేరుకుందని వెల్లడించారు. తమవల్లనే రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల నియామకం, అడ్వకేట్ జనరల్, పిపి , ఏజీపీల నియామకంలో సఫలమయ్యామని అన్నారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలలో బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులను ఎన్నుకొని మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ప్రధాన న్యాయమూర్తుల నియామకాల్లో కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. జ్యుడీషియల్ కమిషన్ ద్వారా న్యాయమూర్తులు ఎన్నిక జరగాలని డిమాండ్ చేశారు. యువ న్యాయవాదులకు బార్ కౌన్సిల్ స్టయిఫండ్ ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు పుట్ట రంగనాథ్, సోఫియా బేగం, ఉమారాణి, విశాల్, శైలజ, సయ్యద్ యాసిర్, సుధాకర్, నాగుల శ్రీనివాస్ యాదవ్, బండారు శైలజ, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బీసీల భావజాల వ్యాప్తి కోసమే "మాస్"


- బీసీలను రాజకీయంగా చైతన్యం చేసేందుకే కార్యక్రమాలు
- ఏడాది కాలంగా దిగ్విజయంగా కార్యక్రమాలు కొనసాగించాం
- సహకరించిన బీసీ మేధావులకు ధన్యవాదాలు
- మన ఆలోచన సాధన సమితి "మాస్" అధ్యక్షులు కటకం నర్సింగరావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: మన ఆలోచన సాధన సమితి (మాస్) 2026 సంవత్సరానికి గాను మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల్లో చైతన్యం పెంపొందించేందుకు, భావజాల వ్యాప్తి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా బీసీ సమాజ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే కార్యక్రమాలపై కార్యవర్గ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలనే ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి సభ అధ్యక్షురాలిగా కోరంగి దుర్గ రాణి రజక, గౌరవ అధ్యక్షులుగా గడ్డం నర్సింహా గౌడ్, అలాగే దొంత ఆనందం నేత, పూస నర్సింహా బెస్త, నేరెళ్ల దేవేందర్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా కొమరయ్య (రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – – ఆర్టీసీ), నూతన కంటి వెంకన్న, పి. శ్రీనివాస్ గౌడ్ (రిటైర్డ్ ఈసీఐఎల్ జీఎం), ఎర్ర సత్యనారాయణ (తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం) హాజరయ్యారు. మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతంగి విట్టలయ్య గౌడ్, సంగెం రమేశ్వర్, గుండ్ల ఆంజనేయులు గౌడ్; రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, క్యాతురు విద్యాసాగర్; రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆవుల వెంకట్ యాదవ్, శంకర్ గంగపుత్ర, సిలివేరు శంకర్ ప్రజాపతి; ప్రచార కార్యదర్శులు బ్రహ్మయ్య రజక, జక్కుల బాలరాజు యాదవ్, మరోజు రాజు చారీ, శ్రీగాది కృష్ణయ్య, నిమ్మల సత్యం, మేరు రవి, మారగోని సత్యనారాయణ, శ్రీకాంత్ గంగపుత్ర, కైరంకొండ నర్సింగ్, భరద్వారాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సమావేశం మాస్ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసేలా విజయవంతంగా ముగిసింది.

# రాందేవ్ దేవ్ రావు హాస్పిటల్‌కు అరుదైన పురస్కారం

- గవర్నర్ ద్వారా తెలంగాణ ఉత్తమ హాస్పిటల్‌గా ఎంపిక
- రెండు లక్షల నగదు అవార్డును అందుకున్న డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ రావు




కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 26 న గవర్నర్ ఎక్సలెన్సీ 2025 ఎట్ హోమ్ కార్యక్రమాన్ని లోక్ భవన్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుధాదేవ్ వర్మ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, అధికార పార్టీ కార్యకర్తలతో పాటు బీజేపీ, ఐఏఎస్, ఐపీస్, విదేశీ రాయభారులు, స్వతంత్ర సమరయోధులు ఈ కార్యక్రమానికి హాజరైనవరిలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాష్ట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, అడలూరి లక్ష్మన్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటెల రాజేందర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, కే. కేశవరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు రమణ,దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే వివేకానంద, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు, డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ఫిలాంత్రోపీ వైద్య సేవల నిమిత్తము రాందేవ్రావు ఆసుపత్రి ని ఎంపిక చేయడం జరిగింది. దీనిలో ఆరోగ్య శిభిరాలు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం, వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత కంటి మరియు శస్త్ర చికిత్సల ద్వారా సేవలశీదించి గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో రాందేవ్రావు ఆసుపత్రి సేవలు మరువలేనివి. ఈ పురస్కారం 2 లక్షల రూపాయలు నగదు బహుమతి మరియు అవార్డు గ్రహీతలకు ప్రశంస పత్రాన్ని లోక్ భవన్ హైదరాబాద్ నందు ఇచ్చి గవర్నర్ సత్కరించారు. ఈ అవార్డు ను రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కే కమలాకర్ అందుకున్నారు. ఈ కార్యక్రమం నిమిత్తము మంగళవారం నాడు రాందేవ్ రావు ఆసుపత్రి మేనేజ్ మెంట్ అభినందన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగులనందర్నీ అభినందించింది. ఈ అవార్డు ద్వారా రాందేవ్ రావు ఆసుపత్రి బాధ్యత సమాజంలో మరింత పెరిగిందని, రోగులను మరింత జాగర్తగా, భద్రంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీ రెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు, జీవి రమణ తెలిపారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావ్ హాస్పిటల్ సి ఓ డాక్టర్ ఎన్. యోబు, డాక్టర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 50 మంది ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

## స్కాలర్‌షిప్‌లను అందించిన పేస్ ఐఐటి అండ్ మెడికల్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ కేంద్రంగా విద్యారంగంలో విశేష గుర్తింపు పొందిన పేస్ ఐఐటి అండ్ మెడికల్ సంస్థ, జెఈఈ, నీట్ , వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంలో తనదైన ముద్ర వేసిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ ప్లానింగ్, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ బృందంతో పేస్ విద్యార్థులకు విజయ మార్గాన్ని సుగమం చేస్తోందన్నారు. ఈ క్రమంలో భాగంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు పేస్ ఐఐటి అండ్ మెడికల్ బృందం 50 మంది ఉత్తమ విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్‌లను ప్రకటించిందన్నారు. ఈ స్కాలర్షిప్‌లు జెఈఈ, నీట్ తదితర ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గణనీయమైన ఆర్థిక సహాయంగా నిలవనున్నాయన్నారు. ఈ సందర్భంగా పేస్ హైదరాబాద్ డైరెక్టర్లు హరిత కస్తూరి మరియు చరిత దిట్టకవి (ఫౌండేషన్ బిల్డర్) మాట్లాడుతూ ప్రతిభకు సరైన అవకాశం లభిస్తేనే దేశానికి, సమాజానికి మంచి భవిష్యత్తు సిద్ధమవుతుందన్నారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన దిశానిర్దేశం చేయాలనే ఉద్దేశంతోనే ఈ స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని తెలిపారు. జెఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు పేస్ ఐఐటి అండ్ మెడికల్ సమగ్ర అకాడమిక్ సపోర్ట్, డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంలు, రెగ్యులర్ టెస్ట్ సిరీస్, వ్యక్తిగత మెంటారింగ్ ద్వారా ఉత్తమ ఫలితాలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన వెటరన్ లెఫ్టినెంట్ కల్నల్ కె. విజయ్ శ్యామ్ విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. కార్యక్రమంలో పేస్ హైదరాబాద్ విశిష్ట అధ్యాపక బృందానికి చెందిన జయసింహా , మురళీధర్, సత్యనారాయణ మూర్తి, సాయి మానస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా, విలువలతో కూడిన విద్యను, పోటీ పరీక్షలకు కావలసిన నైపుణ్యాన్ని, ఫౌండేషన్ స్థాయి నుండి విద్యార్థులకు సులభంగా అందించడంలో పేస్ ఐఐటి అండ్ మెడికల్ ముందంజలో నిలుస్తోంది అని అడిషనల్ డైరెక్టర్ కస్తూరి శంకర్ వివరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, ఎర్రగడ్డ డివిజన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ నవభారత్ రాములు నాయక్, టిపిసిసి ఎస్టీసెల్ కో–ఆర్డినేటర్ రమేష్ నాయక్, నగర ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, యాకమ్మ, కుమారి, బాలు, రాము, సలాం, సురేష్‌గౌడ్ శవి తదితరుల పాల్గొన్నారు.

## వి.ఎస్.టీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నల్లకుంట, రాంనగర్, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకలను వి.ఎస్.టీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో వి.ఎస్.టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం ఆయన కార్మికుల నుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వి.ఎస్.టీ వర్కర్స్ యూనియన్ సలహాదారులు ఆర్.డి.చంద్రశేఖర్,కె.రాజయ్య,ఐ.ఎన్.టీ.యు.సి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల కార్మిక నాయకుడు,వి.ఎస్.టీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్.డి.పాల్, ఆఫిస్ బేరర్స్ ప్రభాకర్, నాగేష్,ఎ.ఆర్.శ్రీనివాస్ యాదవ్,సమధ్,రణధిర్ రెడ్డి,విజయేంధర్,నవిన్ బాబు, రాంమోహన్, కృష్ణా రెడ్డి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

## అల్లాపూర్ డివిజన్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకుల ఘనంగా నిర్వహించారు. అల్లాపుర్, గాయత్రీనగర్, శ్రీ వివేకానద నగర్, పర్వత్‌నగర్, కెసిఆర్ నగర్, శివాజి నగర్, రామారావు నగర్, సఫ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, తదితర ప్రాంత్లో స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్‌అధ్యక్షుడు గౌసుద్దీన్ బీఆర్ఎస్ నాయకులు కలిసి డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించింది. కానీ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో అప్పటి నుంచే గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# పురస్కారాలతో బాధ్యత మరింత పెరుగుతుంది

- సీనియర్ పి. విజయబాబు
- 15 మంది ప్రతిభా మూర్తులకు సన్మానం
- పిల్లల ప్రతిభకు పట్టాభిషేకం
- తుర్లపాటి రచన "మెలొడీస్ ఆఫ్ లైఫ్" పుస్తకావిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా సామాజిక స్పృహను మరువ కూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "తెలుగు భాషా సంఘం పూర్వ అధ్యక్షులు పి. విజయబాబు వ్యాఖ్యానించారు. చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభ ప్రధాన మందిరంలో జరిగిన "తుర్లపాటి సాంస్కృతిక, విజ్ఞాన కేంద్రం" వార్షికోత్సవ సభలో విజయబాబు మాట్లాడుతూ, పురస్కారాలు అందుకున్న వారు సమాజంలో విలువలు పెంచే దిశగా మరింత కృషి చేయాలని అన్నారు. పురస్కారాలు బాధ్యతలను మరింత పెంచుతాయని అభిప్రాయపడ్డారు. "సమాజంలో మంచిని పెంచుదాం, మంచిని పంచుదాం" అన్న నినాదంతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్న తుర్లపాటి సాంస్కృతిక వేదిక నిర్వాహకులు తుర్లపాటి నాగభూషణ రావు, మన్నవ శ్రీదేవి అభినందనీయులని రేడియో, టీవీల ద్వారా సాహితీ కృషి చేస్తున్న సాహితీవేత్త పురాణపండ వైజయంతి ప్రశంసించారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ బి. వరుణ్ మాట్లాడుతూ ప్రతిభ చూపిన వారిని గుర్తించి వారి సన్మానించడం వల్ల వారిలో ఉత్సాహం పెరుగుతుందనీ, ఇది అనారోగ్య సమస్యలను కూడా దూరం చేస్తుందని అన్నారు. తుర్లపాటి రచన "మెలొడీస్ ఆఫ్ లైఫ్" పుస్తకాన్ని పి. విజయబాబు ఆవిష్కరించారు. రచనలో బలం ఉంటే పాఠకాదరణ పెరుగుతుందని అంటూ, పుస్తక పఠనాసక్తి పెంచాల్సిన బాధ్యత రచయిత మీదనే ఉంటుందని అన్నారు. కాగా, విజయవాడ -ఆంధ్ర లొయొల కాలేజీ పూర్వ వైస్ ప్రిన్సిపాల్ కస్తల వేంకట విజయబాబు పుస్తకాన్ని పరిచయం చేస్తూ ఇది కేవలం రచయిత స్వీయ చరిత్ర కాదనీ నేటి యువతకు, పిల్లలకు వ్యక్తిత్వ వికాస సూత్రాలను అంతర్లీనంగా తెలిపే చక్కటి రచన అని కొనియాడారు. తెలుగులో పాఠకాదరణ పొందిన "జీవనరాగాలు" పుస్తకానికి మెలొడీస్ ఆఫ్ లైఫ్ అనువాద గ్రంథమని విజయవాడ మేరిస్ స్టెల్లా కాలేజీ ఇంగ్లీష్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ గా సేవలందించి పదవీ విరమణ చేసిన డాక్టర్ కస్తల సత్యసుధ చెబుతూ, స్వీయ చరిత అనువాదం కత్తి మీద సాములాంటిదని అభివర్ణించారు. పురస్కార గ్రహీతల్లో గరిమెళ్ల గోపాలకృష్ణ మూర్తి, కందేపు రాజశేఖర్, గొట్టిముక్కల శివప్రసాద్, సోమేశ్వర శర్మ , అశ్విని, కాకర్లమూడి నాగేష్, సాహితీ, కాకర్లమూడి లక్ష్మి, లాస్య ప్రియ కొఠారు, శ్రీవేద కొఠారు, పలుకూరు మురళీధర్, డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, చిత్రపు మోహన్ రావు, వి.వి.ఎన్.ఆర్. విజయకుమార్, పి. ఇందిరాదేవి, మొదలి రాజగోపాలం ఉన్నారు. సినిమా పాటలతో సాగిన "గాన సుధ" కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ఆకాశవాణి న్యూస్ రీడర్ పోణంగి బాలభాస్కర్, వి.వి.ఎన్. ఆర్. విజయకుమార్ ఈ మహోత్సవ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. తుర్లపాటి సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు నాగభూషణ రావు మాట్లాడుతూ, ప్రతిభను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని, ఇది ఆరంభం మాత్రమే అని అన్నారు. ఆన్ లైన్ లో నిర్వహించిన "పిల్లల ప్రతిభకు పట్టాభిషేకం" లో పాల్గొని విజేతలుగా నిలిచిన ఐదుగురు చిన్నారులకు వేదిక కార్యదర్శి శ్రీదేవి మన్నవ బహుమతులను అందజేశారు.

# సాహిత్యం మంచి సమాజాన్ని నిర్మిస్తుంది!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కళాసాహిత్యరంగాల్లో వర్గపోరాటం -అంశంపై ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ సాహితీవేత్త ప్రొ.డాక్టర్ కాశీం ప్రసంగించారు. ప్రజాసాహి త్యం వల్ల ప్రజల్లో నైతిక వర్తన పెరుగుతుందని, వ్యక్తిత్వ వికాసం తో మంచి పౌరునిగా మంచి భర్తగా, మంచి తండ్రిగా, మంచి వ్యక్తిగా మారతాడని డా.కాశీం పేర్కొన్నారు. నిజమైన సాహిత్యాన్ని ప్రజలకు అందించాలని కోరారు. దోపిడీదారులకు, ధనికస్వామ్యానికి కొమ్ముకాసే సాహిత్యం వల్ల ప్రయోజనం లేదన్నారు. మనిషి కేంద్రంగా సాహిత్యం ఉండాలని సూచించారు. అభ్యుదయ భావజాలం సమాజిక ఆర్థిక రాజకీయ జీవితాలను బలంగా ప్రభావితం చేస్తాయన్నారు. అరసం, విరసం ఆవిర్భావ నేపథ్యాలను వివరించారు.ప్రస్తుత సంక్షుభిత కాలంలో ప్రజాస్వామిక విలువలను కాపాడే సాహిత్యం రావాలని కోరారు. అమరుల త్యాగాలను ప్రతి గుంపులో ప్రజలు చర్చకు తీసుకోవాలని సూచించారు. కొడవగంటి కుటుంబరావు, శ్రీశ్రీ, చరబండరాజు, గద్దర్, గూడ అంజయ్య శివసాగర్ ల సాహిత్యం స్ఫూర్తిదాయకమైందన్నారు.ప్రజాకళారూపాలు, సాహిత్యం సంప్రదాయ పద్ధతిను ప్రాథమికంగా తీసుకున్నా ఎన్నో ప్రయోగాత్మక ప్రక్రియలతో ప్రజలను చైతన్యం చేసే దిశగా అభ్యుదయ విప్లవ సాహిత్యాలు సాగాయని 55యేళ్ళ ప్రస్థానంలో ప్రత్యామ్నాయ ప్రజాక ళారూపాలు, సాహిత్యం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయన్నారు. పుస్తకావిష్కరణల సెషన్ను కుమారస్వామి, అరుణ్కాలా నిర్వహించారు.మేధోరంగం ,వర్గపోరాటాలు, ఫాసిస్టుసందర్భం అంశాలపై సరోజ్గిరి(ఢిల్లీయూనివర్సిటీ) వక్తగా ప్రసంగించగా ఈ కార్యక్రమానికి శశిధర్ అధ్యక్షత వహించారు.21వ శతాబ్ది విప్లవోద్యమాలు అంశంపై రవివర్మ ప్రసంగించారు. రాంకీ అధ్యక్షత వహించారు.ప్రజాకళామండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, విరసం కళాబృందంతోపాటు ఇతర రాష్ట్రాల కళాబృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తిని నింపాయి.

# డాలర్లు సంపాదిస్తున్నా మూలం మర్చిపోని కవి అఫ్సర్: గోరటి వెంకన్న



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అమెరికాలో ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో విధులు నిర్వహిస్తూ డాలర్లు సంపాదిస్తున్నా, తన మూలాలను మరచిపోని కవి అఫ్సర్ అన్నారు సుప్రసిద్ధ కవి, తెలంగాణ శాసన మండలి సభ్యులు గోరటి వెంకన్న. ప్రభుత్వ సిటీ కాలేజీ మఖ్దూం మొహియుద్దీన్ నేషనల్ అవార్డు ప్రదాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మఖ్దూం అవార్డును అఫ్సర్ కు ప్రదానం చేయడం అవార్డుకే గౌరవమన్నారు. అఫ్సర్ కవిత్వంలో తాత్వికత, వేదన, ఆవేదన వుంటుందన్నారు.కాలం మారిపోతుంది. పోతులూరి, వేమన, మఖ్దూం వారసత్వంతో అంతర్జాతీయ స్థాయిలో మంచి సాహితీవేత్తగా గుర్తింపు పొందాడని అన్నారు. కవిగానే కాక కథకుడిగా, పరిశోధకుడిగా, విమర్శకుడిగా అఫ్సర్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని అన్నారు. చారిత్రాత్మక సిటీ కాలేజీ ఇలాంటి అవార్డు నెలకొల్పటం అభినందనీయమన్నారు. మీ కోసం మీరు బతకడంకాదు, లోకం కోసం బతకండి అంటూ విద్యార్థులకు హితవు చెప్పారు. పదవే గీతమా...పదవే నా ప్రాణమా అన్న మఖ్దూం అనువాద గీతంతో పాటు తాను రచించిన ఎన్నో పాటలు పాడి సభను ఆద్యంతం అలరింపజేశారు. మఖ్దూం తెలంగాణలోని ప్రతి ఉద్యమంలో భాగమయ్యారు – మఖ్దూం పురస్కార గ్రహీత అఫ్సర్ అన్నారు పురస్కార గ్రహీత అఫ్సర్ మాట్లాడుతూ తనకు ఎన్ని పురస్కారాలు వచ్చినా మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డు స్వీకరించటం సంతృప్తిని ఇచ్చిందని, తనను ఎంపిక చేసిన పురస్కారకమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. సిటీ కళాశాల అంటే ఓ చరిత్ర. శతవసంతాల చరిత్ర గల కళాశాల ఇది. ఇక్కడి నుండి అధ్యాపకుడిగా మఖ్దూం మొహియుద్దీన్ ప్రస్థానం ప్రారంభంకావడం విశేషమన్నారు. తాను ఒక కుగ్రామం నుంచి అమెరికా దాకా వెళ్ళానని, భాష, జ్ఞానం తోడుంటే ఎక్కడి దాకా అయినా ప్రయాణం చెయ్యొచ్చన్నారు. తన తండ్రికి మఖ్దూంతో సాన్నిహిత్యం ఉండేదన్నారు. మఖ్దూం కేవలం ఒక కవి మాత్రమే కాదు. తెలంగాణలోని ప్రతీ ఉద్యమంలో భాగమయ్యారని అన్నారు. అందుకు ఆయన సాహిత్యాన్ని ఓ సాధనంగా చేసుకున్నారని చెప్పారు. ఇన్నేళ్ళ తర్వాత కూడా మఖ్దూం మొహియుద్దీన్ ను ఇలా అవార్డు ద్వారా స్మరించుకోవడం మరిచిపోలేని విషయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కనీసం ఒక్క మఖ్దూం కవితనైనా చదవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. ప్రసాద్ / ఆత్మీయ అతిథి డాక్టర్ యాకూబ్ /విశిష్ట అతిథి సినీ దర్శకులు, రచయిత వేణు ఊడుగుల / ఆత్మీయ అతిథి కటుకోజ్వల ఆనందాచారి పాల్గొన్నారు.ఈ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసిన మఖ్దూం మొహియుద్దీన్ అభ్యుదయ రచయిత, ప్రపంచ నియంతల విధానాలకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. నాటి మఖ్దూం మొహియుద్దీన్ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకుని నేటి రచయితలు రచనలు చేయాలన్నారు. సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అవార్డు కమిటీ కన్వీనర్ డా.విప్లవ దత్ శుక్లా మఖ్దూం జీవిత రేఖలను పరిచయం చేయగా, మరో వైస్ ప్రిన్సిపాల్ డా.శాంతి / కమిటీ సభ్యులు డా.కోయి కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ప్రైవేటీకరణ ఆపాలి : సుధా సుందరరామన్




ముషీరాబాద్,మేజర్న్యూస్ : జీవించే హక్కుకోసం పోరాటాలు ఉంటాయని , గాలిని నీటిని కూడా ప్రైవేట్పరం చేస్తున్న పాలకుల వైఖరులు దారుణమని ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు సుధా సుందర రామన్ పేర్కొన్నారు.ఆర్టీసీ కళ్యాణమండపంలో ఐద్వా 14వ జాతీయ మహాసభల మూడో రోజు ఘనంగా జరిగాయి. పలు తీర్మానాలను ఐద్వా ఆమోదించింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం జరిగింది.26 రాష్ట్రాల్లో 16కోట్ల మంది ఐద్వా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని సుధా సుందరరామన్ పేర్కొన్నార. బీహార్లో 45లక్షల మంది మహిళల ఓట్లను తొలగించారని తెలిపారు. కార్పొరేట్లకోసం చేస్తున్న ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణసమతుల్యత దెబ్బతింటుందని, మహిళలు మరింతగా అనారోగ్యం పలవుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ మహిల పోరాటాలకు ఐద్వా అండగా నిలుస్తుందని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి పేర్కొన్నారు. కులదురహంకార హత్యలు తెలంగాణలో ఇప్పటికి కొనసాగటం దారుణమన్నారు. అభయహస్తం పథకంలో భాగంగా రాష్ట్రంలో మహిళలు పొదుపు చేసిన రూ.600కోట్లను తిరిగి వారికివ్వాలని ఐద్వా రాష్ట్రప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేసారు.మహిళాహక్కులు, దృక్పథం , చరిత్ర ప్రచారానికి ఉపయుక్తమయ్యే సాహిత్యాన్ని తీసుకువస్తామన్నారు. తెలంగాణసాయుధ పోరాటంలో మహిళల పాత్ర -బుక్లెట్ను ఈ సందర్భంగా విడుదల చేసారు.

# త్రినాథ్ రావు విజేత!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సంక్రాంతి, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్, బే ఏరియా తెలుగు అసోసియేషన్ సంయుక్తంగా, ఏ.ఐ.ఎ. ఐడల్ -పేరిట నిర్వహించిన పాటల పోటీల్లో హైదరాబాద్ చిక్కడపల్లికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ గాయకుడు, శారదా వరపుత్ర డా. త్రినాథరావు విజేతగా నిలిచారు. పోటీలు హిందూస్తానీ క్లాసికల్, బాలీవుడ్ సాంగ్స్ విభాగాల్లో జూనియర్స్, సీనియర్స్ కు వేరు వేరుగా నిర్వహింపబడగా, త్రినాథరావు బాలీవుడ్ సీనియర్స్ విభాగంలో గెలుపొందారు. ఈ సందర్భంగా నిర్వహింపబడిన సభకు కాన్సోలేట్ జనరల్ శ్రీ శ్రీకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రసంగించారు. త్రినాథరావు మాట్లాడుతూ, హిందీ పాటల పోటీల్లో పాల్గొనడం ఇదే ప్రథమమని, ఈ గెలుపు ఇచ్చిన స్ఫూర్తితో ఇకముందు హిందీ పాటలు కూడా ఎక్కువగా పాడడానికి కృషి చేస్తానని తెలియజేశారు. నిర్వాహకులు మంగిన ప్రసాద్ మాట్లాడుతూ, త్రినాథరావు హిందీ పాటలు కూడా అద్భుతంగా పాడగలరని నిరూపించారన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి, గాయనీగాయకులు పోటీల్లో పాల్గొన్నారు. పాటల పోటీల అనంతరం ప్రవాస భారతీయ కళాకారులు సంక్రాంతి, రిపబ్లిక్ డే సందర్భంగా తమ నాట్య ప్రదర్శనలతో, అసంఖ్యాక ప్రేక్షకులను అలరించారు.



77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ దివాన్ తో పాటు వివిధ డివిజన్లలో జాతీయ పతాకాన్ని కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు
**జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# కెమెరా.. యాక్షన్.. కట్

● టౌన్ ప్లానింగ్ వింత నాటకాలు ● అక్రమ నిర్మాణాలపై నయా పంథా ● సీజ్ అంటూ డ్రామాలు ● అక్రమ నిర్మాణ దారులకు సంపూర్ణ సహకారం ● అధికారుల అండతో రెచ్చిపోతున్న బిల్డర్లు ● సీజ్ చేసిన రిబ్బన్ లను తొలగించి మరీ నిర్మాణాలు ● అధికారులు మారుతున్నా చర్యలు తీసుకోవడంలో విఫలం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం సరికొత్త నాటకాలకు తెరలేపుతుంది. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయకపోగా ఆరోపణలు, ఒత్తిళ్లు వస్తే అక్రమ నిర్మాణాల సీజ్ అనే నాటకాన్ని రక్తి కట్టిస్తుంది. అక్రమ నిర్మాణాల సీజ్ అంటూ మీడియాకు ఉప్పదించడం కెమెరాలు ఆన్ కాగానే బిల్డింగ్ సీజ్ అంటూ రిబ్బన్లు కట్టడం, వార్తలు రావడం, సదరు మీడియా క్లిప్పింగ్ లను నోట్ ఫైల్ గా అధికారులు ఉపయోగించుకోవడం జరిగిపోతాయి.. తీరా పత్రికల్లో ఒక్కసారి కథనాలు ప్రచురితం అయ్యాయా ఇక అంతే సంగతులు.. సీజ్ రిబ్బన్లు తొలగించడం, కోర్టు కేసులంటూ నాటకాలు ప్రదర్శించడం భవన నిర్మాణం పూర్తయ్యే వరకు చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోవడం ఇది కూకట్ పల్లి జోన్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న తంతు.. దీనిపై గ్రేటర్ అడిషనల్ కమిషనర్ స్పందించి టౌన్ ప్లానింగ్ విభాగం లోని అవినీతి అధికారులకు చెక్ పెట్టడంతో పాటు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) టౌన్ ప్లానింగ్ విభాగం చేపడుతున్న అక్రమ భవనాల సీజ్ ప్రక్రియపై అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చర్యల అమలు విధానం, ఆ తర్వాత చేపడుతున్న చర్యలపై స్పష్టత లేకపోవడం ప్రజల్లో తీవ్ర సందేహాలకు దారితీస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, గత కొన్ని వారాల్లో కూకట్‌పల్లి, మూసాపేట, ఆల్విన్ కాలనీ పరిధుల్లో 30కి పైగా



అక్రమ భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేసినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం, ఒకసారి సీజ్ చేసిన భవనాలు కూల్చివేతకు గురికావాలి లేదా కోర్టు ఉత్తర్వుల ద్వారా మాత్రమే విడుదల కావాలి.అయితే, పలు సందర్భాల్లో సీజ్ చేసిన భవనాలు కొద్ది గంటలు లేదా కొన్ని రోజుల్లోనే తిరిగి తెరుచుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. భవనాలకు రిబ్బన్లు కట్టి సీజ్ చేసినట్లు చూపించి, తక్కువ వ్యవధిలోనే వాటిని తొలగించడం చర్చనీయాంశంగా మారింది.టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎన్‌ఏసీ ఇంజనీర్లు, చైన్‌మెన్లు కలిసి అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ, ఆ తర్వాత చేపడుతున్న చర్యలపై ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో సీజ్ ప్రక్రియ ఉద్దేశ్యం, దాని ప్రభావితత్వంపై అనుమానాలు




వ్యక్తమవుతున్నాయి.కొన్ని భవనాలు సీజ్ చేసినప్పటికీ తిరిగి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చాయని, కొన్ని చోట్ల అదనపు అంతస్తులతో కూడిన నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పరిశీలకులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు భగత్ సింగ్ నగర్ ప్లాట్ నెం.1019, కేపీహెచ్‌బీ ఈడబ్ల్యూఎస్ 289, ఫతేనగర్ ఇంటి నెం.6-5-103, కేపీహెచ్‌బీ ఎల్‌ఐజీ 81, భరత్ నగర్ ఇంటి నెం.12-10-92/2/2/1, బాలానగర్ 6-5-103, వసంత్ నగర్ ప్లాట్ నెంబర్లు 706 తదితర భవనాలను వారు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర సమీక్ష చేపట్టి, పారదర్శకతతో పాటు బాధ్యతాయుత చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సీజ్ ప్రక్రియ దుర్వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, ఏకరీతిగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు రిటైర్డ్ ఉద్యోగులు ఓటు ద్వారా బుద్ది చెప్పాలి!-రాంచందర్‌రావు






ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాబోయే ఎన్నికల్లో తమకు న్యాయం చేయని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు రిటైర్డ్ ఉద్యోగులు బుద్ధి చెప్పాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు పిలుపు నిచ్చారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద రిటైర్డ్ ఉద్యోగులకు మద్ధతుగా బీజేపీ ధర్నా నిర్వహించింది. రిటైర్ట్ ఉద్యోగులు, రెగ్యులర్ ఉద్యోగుల కోసం బీజేపీ మద్దతుగా నిరంతర పోరాటాలు చేస్తుందని, ఉద్యోగులకు అండగా, ఉద్యోగుల్లోనే తాము ఉంటామని, ఉద్యోగుల సంక్షేమం కోసం బీజేపీ మద్దతుగా నిలుస్తుందని ,ధర్మ యుద్ధం చేస్తుందని రాంచందర్ రావు అన్నారు.అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా ఉద్యోగ నోటిఫికేషన్లకోసం ఎదురుచూస్తూ పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని, రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్లుగాని హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతికాని ఇవ్వడం లేదని, ఓయూకు రూ.1000కోట్లు నిధులు ప్రకటించిన కాంగ్రెస్ దాన్ని అమలు కు ముందుకు రావడంలేదని, ఓయూ ఉద్యోగుల జీతాలు సరిగా అందడం లేదని రాంచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. రిటైర్‌మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేసారు. బీజేపీ ఎమ్మెల్సీలు-.ఏవీఎన్‌రెడ్డి, అంజిరెడ్డి,కొమరయ్యలు రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లకోసం మద్దతుగా ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. దీక్షలో కూర్చున్నారు. బీజేపీ నేతలు , రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ధర్నాకు మద్దతుగా తరలి వచ్చారు.

## హై-ప్రో ఫీడ్స్ 6వ వార్షికోత్సవం: ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం
### మాంసాహారి చేపల కోసం కార్నివా 36/7 ప్రీమియం ఫీడ్ విడుదల




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆక్వాకల్చర్ పోషకాహార రంగంలో అగ్రగామిగా ఎదుగుతున్న హై-ప్రో ఫీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్తన 6వ వార్షికోత్సవాన్ని బేగంపేటలోని ది ప్లాజాలో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో సంస్థ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు. ప్రముఖుల సమక్షంలో వేడుకలు: ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రంగారెడ్డి జిల్లా ఫిషరీస్ అధికారిణి పూర్ణిమ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంస్థ అధినేతలు మొహమ్మద్ షహాబుద్దీన్ అక్మల్, ఆయేషా ఫాతిమాలు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరేళ్ల ప్రస్థానం - అద్భుత విజయాలు: ఈ సందర్భంగా సంస్థ అధినేత షహాబుద్దీన్ అక్మల్ మాట్లాడుతూ.. గడిచిన ఆరు సంవత్సరాలలో కస్టమర్లు మరియు భాగస్వాముల నమ్మకంతో సంస్థ నిలకడగా వృద్ధి చెందిందని హర్షం వ్యక్తం చేశారు. రైతులు మరియు ఇతర భాగస్వాములకు అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తులను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కార్నివా 36/7 ఫీడ్ ఆవిష్కరణ: వార్షికోత్సవం సందర్భంగా మాంసాహారి () చేపల కోసం ప్రత్యేకంగా రూపొందించిన “కార్నివా 36/7” ప్రీమియం ఫ్లోటింగ్ ఫీడ్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. ప్రత్యేకత: ఇందులో 36% నాణ్యమైన ప్రోటీన్, 7% ఫ్యాట్ ఉంటాయి. ప్రయోజనం: చిటాల్, పబ్దా, సింగి వంటి చేపల వేగవంతమైన ఎదుగుదలకు, మెరుగైన మాంసం అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. పర్యావరణం: ఇది చెరువులో కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, చేపల పూర్తి జీవన చక్రంలో అత్యుత్తమ ఫలితాలను ఇస్తుందని యాజమాన్యం వివరించింది.

# వందేమాతరం ఓ దివ్య మంత్రం

● సదా...స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి ● ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్




హైదరాబాద్, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం ఓ మంత్రంలా పనిచేసిందని ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ వెల్లడి స్పష్టం చేశారు. ఈక్రమంలో నల్లకుంట్ల నిత్యజనగణమన వేదికలో మంగళవారం వందేమాతరం దీక్ష విరమణ కార్యాక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఆ మంత్రాన్ని జపిస్తూ వీరమరణం పొందారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం సిద్ధించడంలో అమలైన పలువురి దేశభక్తుల చరిత్రను వివరించారు. 150 సంవత్సరాల కిందట పుట్టిన వందేమాతర నినాదం ప్రజల్లో దేశభక్తిని రగిలించి వారిని స్వతంత్ర సమరులుగా మార్చిందన్నారు. భారతీయుల స్వేచ్ఛ స్వతంత్రాల కోసం వందేమాతరం ముఖ్య మంత్రంగా నిలిచి గెలిపించిందన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో దేశం కోసం భారతీయ సామాజిక కర్తలను తయారు చేయాలనే లక్ష్యంతో ఆధునిక వందేమాతర ఉద్యమంగా వందేమాతరం దీక్ష చేపట్టడం అభినందనీయమన్నారు. సీనియర్ జర్నలిస్టు నేలంటి మధు, ఇతర నిర్వహకుల ఆధ్వర్యంలో 2002 మే 7వ తేదీన ప్రారంభమై నేటికి 1361 రోజుల పాటు జెండావిష్కరణ చేయడం అద్భుతమన్నారు. వందేమాతరం దీక్ష వ్యవస్థాపకులు చెన్నూరి నాగ శ్రీధర్ శర్మ నేతృత్వంలో భారతదేశంలోని ప్రతీ ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా వందేమాతరం దీక్ష చేపట్టడం ఆనందదాయకమన్నారు. ఈ తరహా కార్యక్రమాలు దేశ పౌరులలో స్ఫూర్తి నింపుతుందన్నారు. అనంతరం నిత్య గణమన ప్రాంగణంలో వందేమాతరం దీక్ష పాటించిన 16మంది సామాజిక కార్యకర్తల దీక్షను ఆయన విరమింప జేశారు. ఈ సందర్భంగా నిత్యజనగణమన, వందేమాతరం దీక్ష నిర్వహకులు నేలంటి మధు, చెన్నూరి నాగ శ్రీధర్‌శర్మలు మాట్లాడుతూ నిత్యజనగణమన పేరిట 1361 రోజుల పాటు ప్రతీరోజూ జెండా అవిష్కరణ గావించడం, ఇదే వేదికలో వందేమాతరం దీక్ష చేపట్టడం దేశ వ్యాప్తంగా తొలిసారి అని అన్నారు. వందేమాతరం దీక్ష ధరించిన దేశభక్తులను, నిత్యజనగణమన వేదిక నిర్వహకులు, సామాజిక కార్యకర్తలను పేరుపేరునా ప్రశంసించారు.భావిభారత పౌరులలో దేశభక్తిని పెంపొందించేందుకు సరికొత్తగా 11 రోజుల పాటు దీక్ష ఆచరించామన్నారు. దేశం కోసం, దేశ భక్తి కోసం మరిన్ని కార్యాక్రమాలు చేపడుతున్నామని, వందేమాతరం దీక్ష భవిష్యత్తులో అనేక ప్రాంతాలలో విస్తరింపచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నిత్య జనగణమన నిర్వాహకులు ఎం కే శ్రీని వాస్, ఉపేందర్ ప్రసాద్ దూబే, డీ ఎన్ రావు, దుబా సి ప్రతిభ, మిర్చి డెవలపర్స్ డైరెక్టర్ జీ.ఓంకారేశ్వర్, మోతీ నగర్ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, సామాజిక కార్యకర్తలు దేవండ్ల వెంకట రాము, పెబ్బేటి కృష్ణ, బాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నడిగోటి సైదులు, వెంకటేష్ .నవీన్,అనీల్‌కుమార్‌లు దీక్ష విరమించి వందేమాతరం అంటూ నినాదాలు చేశారు.

## వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ సీజన్ 2 ప్రారంభ మ్యాచ్‌లో రాజస్థాన్ టైటాన్స్‌తో తలపడనున్న హైదరాబాద్ సూపర్‌స్టార్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ (WPBL) సీజన్ 2లో భాగంగా హైదరాబాద్ సూపర్‌స్టార్స్ తమ తొలి మ్యాచ్‌లో ఈ రోజు ముంబైలోని జియో గార్డెన్స్ వేదికగా రాజస్థాన్ టైటాన్స్‌తో తలపడనున్నారు. సీజన్ 1లో సెమీ ఫైనలిస్టులుగా నిలిచిన హైదరాబాద్ సూపర్‌స్టార్స్, ఈ సీజన్ కోసం జరిగిన వేలంలో సియోన్ మెండెజ్, పెప్ కన్యడెల్, మార్సెల్లో జార్డిమ్, లూయిస్ లావిల్, టాలియా సాండర్స్, కైట్లిన్ హార్ట్, లారెన్ మెండెజ్‌లతో పాటు భారత స్టార్ ఆటగాడు మయూర్ పాటిల్‌ను జట్టులోకి తీసుకొని బలమైన జట్టును సిద్ధం చేశారు. ఈ జట్టుకు ప్రముఖ హెడ్ కోచ్ చాడ్ ఎడ్వర్డ్స్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా హెడ్ కోచ్ చాడ్ ఎడ్వర్డ్స్ మాట్లాడుతూ,“సీజన్ 2లో మన జట్టు ఎలా ఉండాలి, ఎలాంటి పికిల్‌బాల్ ఆడాలనే విషయంలో మాకు పూర్తి స్పష్టత ఉంది. అనుభవం, అథ్లెటిసిజం కలిసిన బలమైన సమ్మేళనం ఈ జట్టులో ఉంది. చేసిన సిద్ధతను ఆరంభం నుంచే స్థిరమైన ప్రదర్శనలుగా మలచడమే మా లక్ష్యం. కొన్ని రోజులుగా ఆటగాళ్లు కలిసి సాధన చేస్తున్నారు, మేమంతా పూర్తి సిద్ధంగా ఉన్నాం” అని అన్నారు. హైదరాబాద్ సూపర్‌స్టార్స్ సహ యజమాని, కేఎల్‌ఓ స్పోర్ట్స్‌కు చెందిన శ్రీ శ్రీనాథ్ చిట్టూరి మాట్లాడుతూ,“లో మరో సీజన్‌కు హైదరాబాద్ సూపర్‌స్టార్స్‌కు మద్దతు ఇవ్వడం ఆనందంగా ఉంది. ఇలాంటి స్థాయి లీగ్‌ను రూపొందించడానికి తెర వెనుక జరుగుతున్న కృషిని మేం అభినందిస్తున్నాం. ఆటగాళ్లు గత కొన్ని రోజులుగా కలిసి శిక్షణ పొందుతున్నారు. చాడ్ ఎడ్వర్డ్స్ నేతృత్వంలో ఈ సీజన్‌లో జట్టు మరింత ముందుకెళ్లగలదనే నమ్మకం ఉంది” అని తెలిపారు.కేఎల్‌ఓ స్పోర్ట్స్‌తో పాటు రకుల్ ప్రీత్ సింగ్ ? జాకీ భగ్నానీ సంయుక్త యాజమాన్యంలో ఉన్న హైదరాబాద్ సూపర్‌స్టార్స్, గత సీజన్‌లోని ప్రదర్శనను మించి ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు. జనవరి 28, 29 తేదీల్లో రాజస్థాన్ టైటాన్స్, పుణే యునైటెడ్‌తో వరుస మ్యాచ్‌లు ఆడనున్నారు. ఫిబ్రవరి 1న దిల్లీ దిల్‌వాలేతో, ఫిబ్రవరి 2న ముంబై పికిల్ పవర్‌తో తలపడనున్నారు. చివరి లీగ్ మ్యాచ్‌లను ఫిబ్రవరి 4న చెన్నై సూపర్‌చాంప్స్‌తో, ఫిబ్రవరి 5న డిఫెండింగ్ చాంపియన్స్ బెంగళూరు జవాన్స్‌తో ఆడనున్నారు.వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ సీజన్ 2లో మొత్తం 13 రోజుల్లో 120 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇది గత సీజన్‌లోని 90 మ్యాచ్‌ల తో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. ఈ సీజన్‌లో 18 దేశాలకు చెందిన 56 మంది ప్రపంచ స్థాయి ఆటగాళ్లు పాల్గొననున్నారు. ఈ మ్యాచ్‌లు ప్రతిరోజూ యూరోస్పోర్ట్‌లో ప్రత్యక్ష ప్రసారంగా, సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమింగ్‌గా ప్రసారం కానున్నాయి. **హైదరాబాద్ సూపర్‌స్టార్స్ మ్యాచ్‌లు (ఫిక్చర్స్):** జనవరి 28, 2026: హైదరాబాద్ సూపర్‌స్టార్స్ రాజస్థాన్ టైటాన్స్ రాత్రి 8:20 జనవరి 29, 2026: హైదరాబాద్ సూపర్‌స్టార్స్ పుణే యునైటెడ్ సాయంత్రం 6:05 ఫిబ్రవరి 1, 2026: హైదరాబాద్ సూపర్‌స్టార్స్ దిల్లీ దిల్‌వాలే సాయంత్రం 6:05 ఫిబ్రవరి 2, 2026: హైదరాబాద్ సూపర్‌స్టార్స్ ముంబై పికిల్ పవర్ రాత్రి 8:20 ఫిబ్రవరి 4, 2026: హైదరాబాద్ సూపర్‌స్టార్స్ చెన్నై సూపర్‌చాంప్స్ రాత్రి 8:20 ఫిబ్రవరి 5, 2026: హైదరాబాద్ సూపర్‌స్టార్స్ బెంగళూరు జవాన్స్ సాయంత్రం 6:05

## పాపిరెడ్డి కాలనీలో యూజీడీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, బీరప్ప టెంపుల్ సమీపంలో నూతనంగా చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాల సమయంలో వరద నీరు రోడ్డుపై పారుతూ తీవ్ర అపరిశుభ్రత నెలకొని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించి ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి మురుగునీరు, వరద నీరు సక్రమంగా అండం ‘గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రైనేజీ పనులు పూర్తయిన అనంతరం, సంబంధిత అధికారులతో చర్చించి సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపడతామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, కుమార్, కొండల్ రావు, బస్వరాజ్, నరసింహ రెడ్డి, మాలాద్రి, దానియల్, రాజు, కృష్ణవేణి, వరలక్ష్మి, వాటర్ వర్క్స్ సిబ్బంది, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : నారాయణ స్కూల్‌లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ కే. కృష్ణవేణి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్, ఆర్ ఐ రవి ప్రసాద్ హాజరయ్యారు. వారు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు, బాధ్యతలపై విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను తమ దైనందిన జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, హాజరైన తల్లిదండ్రులు, అతిథుల నుండి విశేష ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే. కృష్ణవేణి మాట్లాడుతూ, ఇలాంటి జాతీయ పండుగల వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు విలువల ఆధారిత విద్యను అందించడమే నారాయణ స్కూల్ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## సుస్థిర ఆతిథ్యానికి భారత హోటల్స్ సంస్థ ‘పాథ్య’కు అంతర్జాతీయ గుర్తింపు




కొండాపూర్,మేజర్ న్యూస్ : భారత హోటల్స్ సంస్థ () చేపట్టిన సుస్థిర, బాధ్యతాయుత ఆతిథ్య కార్యక్రమం ‘పాథ్య’కు అంతర్జాతీయ స్థాయిలో కీలక గుర్తింపు లభించింది. స్విట్జర్లాండ్‌లోని లాసాన్ నగరంలో ఉన్న ప్రఖ్యాత () ఈ కార్యక్రమంపై సమగ్ర అధ్యయన నివేదికను విడుదల చేసింది.వ్యాపార వ్యూహంలో సుస్థిరతను పద్ధతి బద్ధంగా ఎలా సమన్వయం చేయాలో ‘పాథ్య’ ఒక మార్గదర్శక నమూనాగా నిలుస్తుందని ఈ అధ్యయనం పేర్కొంది. సేవారంగంలో పర్యావరణం, సమాజం, పరిపాలన () అంశాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అనుసరిస్తున్న విధానాలు ఈ నివేదిక విశదీకరించింది.ఈ సందర్భంగా మానవ వనరుల విభాగం కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు గౌరవ్ పొఖ్రియాల్ మాట్లాడుతూ, “సుస్థిర ఆతిథ్యం ఒక్కరి బాధ్యత కాదు, ఇది అందరి సంయుక్త కర్తవ్యం. ‘పాథ్య’ ద్వారా అభివృద్ధి, బాధ్యత రెండూ సమన్వయంగా ముందుకు సాగే భవిష్యత్తును నిర్మిస్తున్నాం” అని తెలిపారు. అంతర్జాతీయ సుస్థిరత ప్రమాణాల ప్రకారం అన్ని హోటళ్లకు ధ్రువీకరణ. అధ్యయన నివేదిక రచయితలు మాట్లాడుతూ, సేవారంగంలో సుస్థిరతను అమలు చేయడం ఎంత కష్టమో ఈ విశ్లేషణ స్పష్టంగా చూపిస్తుందని, ‘పాథ్య’ భవిష్యత్ సుస్థిర వ్యూహాలకు ఒక గ్లోబల్ రిఫరెన్స్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.

## శ్రీనివాస కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఓ వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, లింగం, శ్రీశైలం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ పరీక్షలలో హయత్ నగర్ విద్యార్థుల ప్రభంజనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్స్ హయత్?నగర్ పాఠశాలలో నిర్వహించిన ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్స్ పరీక్షలలో ఈ–ఛాంప్స్ విభాగంలో విద్యార్థులు తమ ప్రతిభను సత్తా చాటారు. ఇందులో నారాయణ– ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ర్యాంకులు సాధించారు. ఆల్ ఇండియా 5 వ ర్యాంకు అద్విత రెడ్డి, స్టేట్ 2 వ ర్యాంకు గోకుల అద్విత రెడ్డి, ఆల్ ఇండియా 7 వ ర్యాంకు, స్టేట్ 4 వ ర్యాంకు సయ్యాద్ అనాస్, ఆల్ ఇండియా 9 వ ర్యాంకు, స్టేట్ 5 వ ర్యాంకు మంగ అనన్య, ఆల్ ఇండియా 10వ ర్యాంకు, స్టేట్ 6వ ర్యాంకు కనకబండి మిన్వి యాదవ్ రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల యజమాన్యం పై హర్షం వ్యక్తము చేశారు. నారాయణ విద్యాసంస్థల డి.జి.యం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుల గురించి ఎ. ఓ. చంద్రశేఖర్ మట్లాడుతు. విద్యార్థులను అభినందించారు.

# అత్యాధునిక "జనరేటివ్ ఏఐ"విధానాన్ని లాంఛనంగా ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః సాంకేతికత వినియోగంలో నగర పోలీసులు మరోసారి మరో ముందడుగు వేశారు. సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ (సిఏఆర్ ) సిబ్బంది విధుల కేటాయింపులో మానవ ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకతతో కూడిన అత్యాధునీక "జనరేటివ్ ఏఐ" విధానానికి మంగళవారం నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ శ్రీకారంచుట్టి,లాంఛనంగా ప్రారంభించారు. గతంలో మాన్యువల్ పద్ధతిలో విధుల కేటాయింపువల్ల తీవ్ర జాప్యం జరగడంతో, దీనివల్ల సమయం ఎంతో వృధా అయ్యేదని, వాటికి చెక్ పెట్టెందుకే ఈ విధానాన్ని నూతనంగా ప్రారంభించామని, కేవలం రెండు నెలల్లోపే ఈ కొత్త సాంకేతికతను హన్ష ఈక్విటీ పార్ట్‌నర్స్ ఏల్‌ఎల్‌పితోకల్సి జనరేటివ్ ఏఐ సాయంతో కొత్త విధానాన్ని ఉన్నతాధికారులు అభివృద్ధి చేయడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. హంగేరియన్ మెథడ్ అనే సాంకేతిక పద్ధతిద్వారా సిబ్బంది సీనియారిటీ,రిజర్వ్‌లో ఉన్న రోజులు,రివార్డులు, క్రమశిక్షణ, ఆరోగ్యంవంటి అంశాలను స్కోర్ ఆధారంగా పరిగణలోకి తీసుకుని,కంప్యూటరే విధులను ఖరారు చేస్తోందని, ఇందులో అధికారుల జోక్యం ఏమాత్రం ఉండదని ఆయన చెప్పారు. ఓపెన్ ఏఐ సాయంతో డ్యూటీ అలాట్‌మెంట్ క్షణాల్లో తయారవుతుందని, దీనివల్ల ఆఫీసు పనిభారం తగ్గి,పోలీసులు శాంతిభద్రతలపై మరింత దృష్టిని పెట్టేందుకు ఎంతో వీలుకలుగుతుందన్నారు. ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా ఏఐ చాట బాట్ అందుబాటులో ఉంటుందని, డ్యూటీ అలాట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని విషయాలకు చాట్ బాట్ తగిన సమాధానం ఇస్తుందన్నారు. ఈ విధానంద్వారా పైలట్ ప్రాజెక్టు కింద 1,796 దరఖాస్తులను పరిశీలించి, సెక్రెటెరియట్,సి.ఎం. ఆఫీస్, ట్రాఫిక్ తదితర విభాగాలతోపాటు ఇంటర్ సెప్టర్ వాహనాలకు సంబంధించిన 208 డ్యూటీలను సమర్థవంతంగా కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికిక విధుల కేటాయింపును పారదర్శకంగా,జవాబుదారితనంతో మార్చడంకోసమే అత్యాధునీక జనరేటివ్ ఏఐ విధానాన్ని ప్రారంభించామన్నారు. ఈ సమావేశంలో సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ కానిస్టేబుళ్ళకు జనరేటివ్ ఏఐ విధానంద్వారా జారీచేసిన ఆర్డర్లను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ వారికి అందజేశారు. ఈ సమావేశంలో నగర అదనపు సి.పి.లు ఎం. శ్రీనివాస్, తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సి.పి.లు డి. జోయల్ డేవిస్, శ్వేత, డి.సి.పి. హెడ్ క్వార్టర్స్ ఆర్. వేంకటేశ్వర్లుతోపాటు అన్ని జోన్ల,విభాగాల డి.సి.పి.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమ్లీబన్ బస్ స్టేషన్‌లో మేడారం జాతరకువెళ్ళే చిన్నారుల చేతి మణికట్టుకు క్యూ ఆర్ కోడ్ బాండ్

- మేడారం జాతరలో చిన్నారులు తప్పిపోతే,వారి చేతి మణికట్టు బాండ్‌ద్వారా వెంటనే వారి తల్లిదండ్రుల వివరాలు లభ్యం
- జాతరలో తప్పిపోయిన చిన్నారులను సత్వరమే వారి తల్లిదండ్రుల చెంతకు చేరవేసేందుకు క్యూ ఆర్. కోడ్ బాండ్ ఎంతో దోహదం
- మేడారం జాతరకు వెళ్ళుతున్న తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇమ్లీబన్‌లోగల కౌంటర్‌లో క్యూ ఆర్ కోడ్ బాండ్ వేయించండి : డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మేడారం జాతరను పురస్కరించుకుని ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమ్లీబన్ బస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా "రిస్ట్‌బాండ్ ఇనిషియేటీవ్ ఫర్ చైల్డ్ సేఫ్ట్" కార్యక్రమానికి మంగళవారం గోల్కొండ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ప్రత్యేకంగా జోన్ అదనను డి.సి.పి. కృష్ణ గౌడ్, గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. సుదర్శన్,ఆఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నునావత్ రవిలతోకల్సి లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 28వ తేదినుంచి 31వ తేదివరకు మేడారంలోని సమ్మక్క-సారలమ్మ జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి చిన్నారులతోకల్సి తరలివెళ్ళుతున్న నేపథ్యంలో లక్షలాది మంది జన సందోహంలో అనుకోకుండా తమ చిన్నారులు జాతరలో తప్పిపోతే,వారి ఆచూకికోసం వెతకడం చాలా కష్టం కావడంతో నగర పోలీసులు చిన్నారులు తప్పిపోకుండా ఉండేందుకుగాను ప్రత్యేకంగా క్యూ ఆర్. కోడ్ విధానానికి శ్రీకారంచుట్టింది. ఈ క్యూ.ఆర్. కోడ్ పనితీరు విధానం ఏలా ఉంటుందంటే.....మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఇమ్లీబన్ బస్ స్టేషన్)నుంచి బస్సుల్లో బయలు దేరే ప్రయాణికుల తల్లిదండ్రులు సౌకర్యార్థం నగర పోలీసులు ప్రత్యేకంగా చిన్నారులు తప్పిపోకుండా ఉండేందుకుగాను ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేసి, ఈ కౌంటర్‌వద్ద ప్రధానంగా చిన్నారుల చేతి మణికట్టుకు క్యూ ఆర్.కోడ్ బాండ్‌ను అంటించడం జరుగుతుందని, ఈ క్యూ ఆర్ కోడ్‌లో చిన్నారులకు సంబంధించి వారి తల్లిదండ్రుల,సంరక్షకుల పేర్లు,నివాస స్థలం వ్యక్తిగత వివరాలు, తల్లిదండ్రుల మొబైల్ నెంబర్లను ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్‌లో పూర్తి డేటాను ఫీడ్ చేయడం జరుగుతుందని గోల్కొండ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. చిన్నారులు మేడారంలో ఆకస్మాత్తుగా తప్పిపోతే,తల్లిదండ్రులు ఏమాత్రం భయపడవద్దని, వారు ఏక్కడ తప్పిపోయారు, ఏక్కడ ఉన్నారో వెంటనే కనిపెట్టెందుకు వారి చేతి మణికట్టుకు కట్టిన క్యూ ఆర్ కోడ్ బాండ్ వారి జాడను వెంటను కనుగొనడానికి ఎంతో వీలుకలుగు తుందన్నారు. క్యూ ఆర్. కోడ్ లో చిన్నారుల తల్లిదండ్రులకు సంబంధించిన అన్ని వివరాలు నిక్షిప్తం కావడంవల్ల, జాతరలో ఏవరికినైనా తప్పిపోయిన బాలుడు కనిపిస్తే వెంటనే వారి చేతి మణికట్టుకు ఉన్న క్యూ ఆర్ బాండ్‌ను తమ సెల్‌ఫోన్‌తో స్కాన్ చేస్తే,తప్పిపోయిన పిల్లలకు సంబంధించిన పూర్తి వివరాలు వెలువడుతాయని,వెంటనే తప్పిపోయిన పిల్లల తల్లిదండ్రులకు ఫోన్‌ద్వారా తగిన సమాచారం అందించేందుకు ఎంతో వీలుకలుగుతుందన్నారు. తప్పిపోయిన పిల్లల వివరాలను కంట్రోల్ రూమ్‌కు కూడ చేరవేసేందుకు ఎంతో వీలుకలుగుతుంద న్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తప్పని సరిగ్గా ఇమ్లీబన్ బస్ స్టేషన్‌లో నగర పోలీసుల తరపున ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ బాండ్ సెంటర్‌ను సందర్శించి,తమ చిన్నారుల చేతి మణికట్టుకు క్యూ ఆర్ కోడ్ బాండ్‌ను వేయించాలని డి.సి.పి. కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫ్జల్‌గంజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుభాష్,ఆర్టీసి రీజినల్ మేనేజర్ జె. శ్రీలతతోపాటు ఆఫ్జల్‌గంజ్ పోలీసులు,ఆర్టీసి అధికార,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రలోభాలు, ఒత్తిళ్లు నాపై పని చేయవు

- జవహర్‌నగర్ డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి
- ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన చక్రపాణి
- సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడితే తాట తీస్తాః ఏసీపీ



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః రాజకీయాలు, ప్రలోభాలు, ఒత్తిళ్లు తనపై పని చేయవని జవహర్‌నగర్ డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీ ఎస్ చక్రపాణి మాట్లాడుతూ... సమర్థవంతమైన పోలీసింగ్‌ను డివిజన్ ప్రజలకు ఇవ్వడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టే ఎంతటివారైనా సరే తాట తీస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పిర్యాదుదారులు ఎవరికి బయపడకుండా నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. డివిజన్ పరిధిలోని సామన్య ప్రజలకు అండగా ఉండాలని సెక్టార్ పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ - దేశ సమగ్రాభివృద్ధి కోసం యువత ముందుకు సాగాలి

- శ్రీ వెంకటేశ్వర కాలనీ వేడుకల్లో కటికరెడ్డి అరవింద్‌రెడ్డి
- అతిథులను సత్కరించిన పి.కృష్ణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃప్రజాస్వామ్య పరిరక్షణ - దేశ సమాగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా సమాజ హితం కోరుతు యువత సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, కాలనీల అభివృద్ధి, సంక్షేమం కోసం తమ వంతు సమయం కెటాయించాలన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర కాలనీలో కాలనీ మాజీ అధ్యక్షుడు పి. కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో అరవింద్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకలకు హాజరైన నాయకులు, శివారు కాలనీల ప్రతినిధులను ఈ సందర్భంగా పి. కృష్ణ శాలువాలతో ఘనంగా సత్కరించి భారత దేశ సమగ్రాభివృద్ధి కోసం ఎంతో మంది మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని, వారందరిని జాతీయ పండుగల సందర్భంగా స్మరించుకోవడం , జాతీయ పండుగలను ఘనంగా జరుపుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పి. కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర కాలనీ మాజీ ప్రసిడెంట్ పి. కృష్ణ, కాలనీ ఉపాధ్యక్షుడు రాజుగౌడ్, జనరల్ సెక్రటరీ లక్ష్మణచారి, కోశాధికారి బి. శ్రీను, జాయింట్ సెక్రటరీ జైపాల్‌నాయక్, మాజీ గౌరవ అధ్యక్షుడు నరసింహ, రామాచారి, మాజీ గౌరవ సలహాదారులు రామానాయుడు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇమాంపురా కమ్యూనిటీహాల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జియాగూడ ఇమాంపురాలోని బల్దియా కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. అనంతరం ఆయన పిల్లలకు మిఠాయిలు పంచి,గణతంత్ర దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వినయ్‌కుమార్,జస్వంత్‌కుమార్, మహేష్‌బాబు, యాదయ్య, మహేందర్, లక్ష్మినారాయణ,సురేందర్, దర్శన్, గౌతమ్,నర్సింగ్‌రావు,ధన్‌రాజ్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంధులు-దృష్టిలోపంగల వ్యక్తుల భద్రతను ప్రతిబింబించే జాకెట్టు-రెయిన్ కోట్లను అందజేసిన నిర్వాహకులకు అభినందించిన జిల్లా కలెక్టర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎఫ్.ఆర్.ఎస్.టి. ఫౌండేషన్ సహకారంతో అంధులు,దృష్టిలోపంగల వ్యక్తులకు భద్రతను ప్రతిబింభించే నాలుగు వందల జాకెట్లను,రెయిన్ కోట్లను మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంస్థ నిర్వాహకురాలు ఫర్హానాజ్,ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరినుకల్సి జాకెట్లను,రెయిన్ కోట్లను అందజేశారు. హైదరాబాద్ జిల్లా దివ్యాంగులు,వయో వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమానికి చేయూతకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తుందని, అంధులు,దృష్టిలోపం ఉన్న వారి జీవన విధానాలు,అవసరాలు ఆలోచించాల్సిన విషయమన్నారు. దివ్యాంగుల ఉపాధి అవకాశాలకు ఏక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని,దృష్టిలోపంగల వ్యక్తుల భద్రతకోసం ఎఫ్.ఆర్.ఎస్.టి. ఫౌండేషన్ సంస్థ చేపట్టిన ప్రతిబింబించే జాకెట్లు,రెయిన్‌కోట్లను పంపిణీ చేయడంవంటి కార్యక్రమం ఒక వినూత్న ఆలోచనవంటి దని ఆమె అభివర్ణించారు. ఇలాంటి కార్యక్రమాలను ఇతర స్వచ్ఛంధ సంస్థలుకూడా ముందుకువస్తే, దివ్యాంగుల భవిష్యత్తు ఎంతో మెరుగుఅవుతుందని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఫౌండేషన్ డైరెక్టర్ ఫర్హానాజ్, ఫతే రంధావాను మనస్సు పూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఏ. రాజేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- ఆకట్టుకున్న విధ్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- అబ్బురపరిచిన జాతి నేతల వేషాధారణలు
- ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు అచీవ్‌మెంట్ అవార్డులు










ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు అచీవ్‌మెంట్ అవార్డులను పాఠశాల ప్రిన్సిపాల్ పరిమళ అందజేశారు.

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విధ్యాక్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమర యోధుల వేషాధారణలతో విధ్యార్థులు అబ్బురపరిచారు. ఈ సందర్భంగా అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు అచీవ్‌మెంట్ అవార్డులను పాఠశాల ప్రిన్సిపాల్ పరిమళ అందజేశారు. పిల్లలలో చిన్నతనం నుంచే దేశ భక్తి, దేశం పట్ల గౌరవం పెరగాలని, అందులోభాగంగానే కాకతీయ పాఠశాలలో అన్ని రకాల జాతీయ పండుగులు, సంప్రదాయ పండుగలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. సమాజం పట్ల, సంప్రదాయాల పట్ల చిన్నతనం నుంచే విధ్యార్థుల్లో అవగాహన కల్పించే విధంగా కాకతీయ లో శిక్షణ ఉంటుందన్నారు. నేడు పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా విధ్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అందుకు కాకతీయ పాఠశాలలో విద్యా బోధన సాగుతుందని ఆమె వివరించారు.

# సనాతన జాగరణ దేశ కళ్యాణ యాత్ర

- పద్మావతి సమేత వెంకటేశ్వర ఆలయం చేరుకుంది
- వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ, భగవద్గీత కార్యక్రమం
- తరలివచ్చిన భక్త జనం




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: స్వామి దయానంద సరస్వతి 200 సంవత్సరాల జయంతి ఉత్సవాల్లో భాగంగా 40 రోజుల సనాతన జాగరణ దేశ కల్యాణ యజ్ఞయాత్ర పరమ పూజ పూజ్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో 14 వ రోజు 27 - 1- 2026న ఉదయం 9 గంటలకు హైదరాబాద్ లోని కె.పి.హెచ్.బి లోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చేరుకొంది. ఆ సందర్భంగా దేవాలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు, సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించబడింది. తర్వాత సామవేదం మంత్ర ప్రోక్తముగా హవన కార్యక్రమం నిర్వహించబడింది. దేశ కళ్యాణం కోసం సమాజ హితం కోసం ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఆచార్య నరేంద్ర విశ్వ కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య నరేంద్ర వారి పుత్రులు శ్రీ తేజస్ వారి సహకారంతో రామేశ్వరం నుంచి శ్రీనగర్ లోని లాల్ చౌక్ వరకు ఈ దేశ కల్యాణ రథయాత్ర 40 రోజులు సాగుతోంది. వెంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శ్యామల రాజు, చంటి రాజు, కృష్ణమూర్తి మిగతా సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమం ఈ దేవాలయము వద్ద ఈ నిర్వహించబడింది. నిర్వహించబడిన యజ్ఞ కర్తలుగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ దంపతులు, చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు కలిదిండి విశ్వనాథరాజు దంపతులు ఆధ్వర్యంలో ఈ హవన కార్యక్రమం నిర్వహించబడింది.

విశ్వ కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ నరేంద్ర మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మం జాగరణ కోసం ప్రతి వ్యక్తి కృషి చేయాలని, భారతీయ విలువలను కాపాడుకోవాలని, ధర్మాన్ని కాపాడుకోవాలని, దేశం బాగుంటేనే దేశంలోని ప్రజలు బాగుంటారని, దేశ ఐక్యతను విచ్చిన్నం చేసే దుష్టశక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైన ఉందని, వేద ధర్మాన్ని, వేదమాతని, గోమాతని కాపాడుకోవాలని చెప్పారు.హిందువుల అలక్ష్యం వల్ల అఖండ భారతావని లోని భాగాలైన ఇరాన్ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ శ్రీలంక ,మయన్మార్ బంగ్లాదేశ్, భూటాన్లను కోల్పోయామని, ఎప్పటికైనా భారతీయులంతా సమిష్టిగా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించిన యోగేష్ ప్రభు ని హృదయపూర్వకంగా అభినందించారు. వారి సేవలు అపూర్వమైనవని అన్నారు. ఈ సందర్భంగా యోగేష్ ప్రభు మాట్లాడుతూ తన ఉన్నతికి కారకులైన తల్లిదండ్రులకు, గురువులకు, సహకరించిన మిత్రులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. న్యూఢిల్లీలోని ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ ఆది నారాయణ అతిథిగా హాజరయ్యారు. జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో వారి న్యూ ఇయర్ తెలుగు క్యాలెండర్ నుంచి అతిథులు ఆవిష్కరించారు. చత్రపతి శివాజీ యువసేన కార్యకర్తలు ఈ కార్యక్రమం నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిలోఫర్ ఆసుపత్రిలో ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసిన సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డా. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనిలోఫర్ ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ.ఎన్.టి.యు.సి. ఆధ్వర్యంలో నిలోఫర్ ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ. డా. ఆనంద్ చేతులమీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి. నేతలు జి. శ్రీనివాస్ (హెచ్.ఈ.ఓ.),నిలోఫర్ ఆసుపత్రి మహ్మద్ నసీర్ రిటైర్డ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్,యూనియన్ సభ్యులు,కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఈసి శ్రీనివాస్ మాట్లాడుతూ నిలోఫర్‌లో ఐఎన్‌టియుసి యూనియన్‌లో ఏటువంటి విభేధాలు లేకుండా అందరు కల్సికట్టుగా యూనియన్ బలోపేతం చేసుకోవాలన్నారు. యూనియన్‌కి విరుద్ధంగా ఏటువంటి కార్యక్రమాలు చేపడితే ఏమాత్రం ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

## సంఘ సేవకులు డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జుమ్మేరాత్‌బజార్ హూంట్‌వాడి గల్లీలోని శ్రీవేంకటేశ్వర క్లీనిక్ ప్రాంగణంలో ప్రముఖ సంఘ సేవకులు,డా. ప్రేమ్‌ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోషామహల్ పి.ఎస్. మనీషా,టి.డి.పి.సీనియర్ నాయకులు రాంనారాయణ యాదవ్‌లు విచ్చేసి,జాతీయ పతాకాన్ని ఏగురవేశారు. ఈ సందర్భంగా డా. ప్రేమ్‌ప్రకాశ్ శర్మ ముఖ్య అతిథులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మిఠాయిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌సింగ్,సోమశేఖర్,ప్రేమ్‌ప్రకాష్ శర్మ, శివరాజ్, సురేందర్‌సింగ్,డి. గోపాల్‌రావు, కిషన్‌రావు,ధ్యానంద్ యాదవ్, సరస్వతి భాటి, మంగళభాటి, ప్రధ్యుమ్న మిశ్రా,ధీరజ్ శర్మ, ఛాయా భాటీ తదితరులు పాల్గొన్నారు.

## పురానాపూల్ చౌరస్తావద్ద దివంగత కుందన్‌లాల్ జైస్వాల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పురానాపూల్ చౌరస్తావద్ద ప్రముఖ సంఘ సేవకులు స్వర్గీయ కుందన్‌లాల్ జైస్వాల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేందర్‌కుమార్ జైస్వాల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు రాజేందర్‌కుమార్ జైస్వాల్ ప్రత్యేక జాతీయ పతాకాన్ని ఏగురవేసి,జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, అంజలి జైస్వాల్,వినయ్ రాజ్‌వర్ధన్ జైస్వాల్, పాల్గొన్నారు.

# ఐఎఫ్ఎస్‌బి ప్రతిభా పరీక్షల్లో ఆదిత్య గ్లోబల్ స్కూల్ ప్రభంజనం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బీరంగూడలోని వందనపురి కాలనీకి చెందిన ఆదిత్య గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఐఎఫ్ఎస్‌బి ప్రతిభా పరీక్షల్లో చక్కటి ప్రతిభ ప్రదర్శించి తమ సత్తా చాటారు. ఈ పాఠశాల విద్యార్థులు ఏకంగా 19 బంగారు పతకాలను, 25 రజత పతకాలను 35 కాంస్య పతకాలను కైవసం చేసుకోవడం విశేషం. వీరు సాధించిన ఘన విజయం పట్ల పాఠశాల యాజమాన్యం తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఈ విధంగా ప్రతిభ కనబరచడం చాలా ఆనందంగా ఉందన్నారు. మున్ముందు అన్నింటిలోనూ ఇలాగే ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తయారు చేస్తామన్నారు.అలాగే విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికితీసిన మా టీచర్లకు అభినందనలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడానికి సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హబీబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్‌ను ప్రారంభించిన నటి సుప్రియ చావన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అందం..ఆకర్షణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాయని వర్ధమాన నటి సుప్రియ చావన్ అన్నారు. డిల్లీ ఆధారిత వెల్నెస్ చైన్ కూకట్ పల్లి లోని వివేకానందనగర్ లో నెలకొల్పిన హబీబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ సంస్థ తెలంగాణ లోని 27వ సెలూన్ బ్రాంచ్? ను నటి సుప్రియ చావన్ తో పాటు హబీబ్స్ మేనేజింగే డైరెక్టర్ అమన్ హబీబ్ పలువురు అతిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రియ చావన్ మాట్లాడుతూ అందం ఆత్మ విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని, జాతీయ, అంతర్జాతీయ సెలూన్ బ్రాండ్లు ఒకప్పుడు ఎంతో ఖరీదు తో పాటు పరిమితంగా ఉండేవని, కాని ఇప్పుడు ఈ సౌందర్య పోషక సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. 2027 సంవత్సరం మార్చి



నాటికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 20కి పైగా హబీబ్స్ సెలూన్?లను ఏర్పాటు చేయనున్నట్లు హబీబ్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమన్ హబీబ్, మాస్టర్ ఫ్రాంచైజీలు ప్రశాంత్ లడ్డా, శ్రీకాంత్ రాఠి బృందం పేర్కొన్నారు. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అమీన్?పూర్, బాచుపల్లి ప్రాంతాలతో పాటు వరంగల్, కరీంనగర్ నగరాల్లో కొత్త సెలూన్?లను ప్రారంభించనున్నట్లు వారు వివరించారు. ఈ రంగంలో మహిళా యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఫ్రాంచైజీ అవకాశాలను కూడా అందిస్తున్నామని తెలిపారు. ఫేషియల్స్, హెయిర్?స్టైలింగ్, హెయిర్ కలరింగ్?, మేకప్, బ్రైడల్ అండ్ ప్రీ-బ్రైడల్ వంటి విభిన్న రకలా గ్రూమింగ్ సేవలు" అందిస్తున్నామమి వివరించారు.

# భద్రం నాన్న లఘు చిత్రాన్ని విడుదల - డీజీపీ శివధర్ రెడ్డి

## సర్వేజనా ఫౌండేషన్ ద్వారా డాక్టర్ గురువారెడ్డి చేసిన రోడ్డు భద్రత ఉద్యమానికి అభినందనలు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : రోడ్డు ప్రమాదాలను తగ్గించి బాధ్యతాయుతమైన రహదారి వినియోగాన్ని ప్రోత్సహించడంలో సర్వేజనా ఫౌండేషన్ చేపడుతున్న విస్తృత స్థాయి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్?ను మరింత సురక్షిత నగరంగా మార్చడం, రోడ్డు మరణాలను తగ్గించడం లక్ష్యంగా సర్వేజనా ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా వినూత్న అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలల నుంచే రోడ్డు భద్రతపై విద్య, పిల్లల ద్వారా తల్లిదండ్రులపై అవగాహన కల్పించే ప్రచారాలు, అలాగే నగరంలోని ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద యమధర్మరాజు వేషధారణలో వాలంటీర్లతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను తెలియజేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మంగళవారం సాయంత్రం డీజీపీ చేతుల మీదుగా రోడ్ సేఫ్టీ స్టిక్కర్లు మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు కలిగే పరిణామాలను వివరిస్తున్న "బద్రం నాన్న" అనే రోడ్డు భద్రతా అవగాహన లఘు చిత్రాన్ని అధికారికంగా విడుదల చేశారు.ఈ లఘు చిత్రాన్ని సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎ.వి. గురవ రెడ్డి మరియు సీఈఓ డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డిల నాయకత్వంలో రూపొందించారు. ఫౌండేషన్ చేస్తున్న నిరంతర కృషిని ప్రశంసించిన డీజీపీ, ఇటువంటి కార్యక్రమాలు రోడ్లపై భద్రతను పెంచడంలో, విలువైన ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ గురవ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే 116 శతకాలతో కూడిన "బండిశతకం" పుస్తకాన్ని విడుదల చేశామని, ఇప్పుడు మరింత విస్తృత ప్రజానీకానికి చేరువయ్యేలా "బద్రం నాన్న" లఘు చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ అనిల్, రోడ్ సేఫ్టీ మేనేజర్ సిద్ధార్థ్, సర్వేజనా ఫౌండేషన్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగల అరెస్టు

● ఢిల్లీలో పట్టుబడ్డ నిందితులు ● చైన్ స్నాచింగ్ కేసులో మూడు బృందాలుగా ఏర్పడి కేసును చేదించారు ● వివరాలు వెల్లడించిన ఎల్బీనగర్ డిసిపి అనురాధ






హయత్ నగర్, మేజర్ న్యూస్: చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు చేదించారు. కేసుకు సంబంధించిన వివరాలు మంగళవారం ఎల్బీనగర్ కార్యాలయంలో డిసిపి అనురాధ వివరాలు వెల్లడించారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో నిందితులను పట్టుకునేందుకు మూడు బృందాలుగా ఏర్పాటు చేసి టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో కేసును చేదించామన్నారు. ఇందులో అక్షయ్ కుమార్ శర్మ, రోహిత్ అనే ఇద్దరు నిందితులు బైక్ దొంగతనం చేసి, చైన్స్ మ్యాచింగ్ కు పాల్పడతారు. స్నాచింగ్ అనంతరం బైక్ ను వదిలేసి వెళ్ళిపోతారు. అక్షయ్ కుమార్ శర్మ పై ఈద పోలీస్ స్టేషన్లలో మొత్తం 21 కేసులు ఉండగా, రోహిత్ పై 13 కేసులు ఉన్నాయి. ఈ కేసులు ఢిల్లీ, మహారాష్ట్ర, నాగపూర్ లలో ఉండగా, మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో 9 కేసులు ఉన్నాయని వెల్లడించారు. పండితుల ఇద్దరినీ ఢిల్లీలో కులో తీసుకున్నామని చెప్పారు. వారి నుంచి 11 తులాల బంగారం, రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డిసిపి వివరించారు.

# సుభద్ర నగర్‌లో కార్పొరేటర్ మార్నింగ్ వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుభద్ర నగర్లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సుభద్ర నగర్ కాలనీలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో మాట్లాడుతూ సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి, శానిటేషన్ సూపర్వైజర్ మధు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఓ వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, లింగం, శ్రీశైలం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి : కల్వకుంట్ల కవిత

లిఅధికారం ఉన్నా లేకున్నా సేవ చేయాలన్న తపన ఉండాలి

లినేటి రాజకీయాల్లో యువత సరైన మార్గం ఎంచుకోవాలి





ఉప్పల్ జనవరి 27( సూర్య మేజర్ న్యూస్): నేటి యువత రాజకీయాల్లోకి రావాలని దృఢ సంకల్పం ఉండాలని,పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయాలన్న తపన ఉండాలని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం యువతలో పెంపొందించుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.చార్మినార్ నియోజకవర్గం హరి బోలి డివిజన్ నుండి రాజేష్ గాయక్వాడ్ కు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ జాగృతి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తుందని, పదవీకాంక్షతో కాకుండా ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ప్రశ్నించే గొంతుకై యువత ముందు వరుసలో ఉండి పోరాడాలని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి యువతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు . రాకేష్(సోను భాయ్) తోపాటు హర్ష్ అస్థానా,కె. శ్రీకర్,శాహి భూషణ్ రాయి అస్థానా, నిలే భూషణ్ రాయి అస్థానా, సచిన్ అస్థానా, ఓంకార్ నరేందర్, శ్రీవాస్తవ్ నరసింగ్, రాజు రూప్ సింగ్ , నిధిన్, సంతోష్, నవీన్, శ్రీకాంత్ గౌడ్,కు తెలంగాణ జాగృతి కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ తనకు ముఖ్యమని ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారాన్ని కోసం సైనికుల పోరాటం చేస్తున్నారని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు కవితక్క పోరాటానికి బయలుదేరారని తెలిపారు.సేవలు ఎక్కడ ఉన్నా ప్రశ్నించే తత్వం తనదని, కవితక్కతో సేవా కార్యక్రమాలో పాలుపంచుకోవాలని అదృష్టంగా భావిస్తున్నానని,జాగృతి పార్టీలో చేరామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జనరల్ సెక్రటరీ నవీనాచారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, చార్మినార్ నియోజకవర్గంలో ఇంచార్జ్ రాధాకృష్ణ, రాము యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వేలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే 77 వ గణతంత్ర దినోత్సవాన్ని సికింద్రాబాద్?లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జాతీయ జెండాను ఆవిష్కరించి, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ యొక్క వివిధ బృందాలు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్), సివిల్ డిఫెన్స్ మరియు స్కౌట్స్ ꠲ గైడ్స్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న పద్నాలుగు ప్లాటూన్?లు మార్చ్ పాస్ట్?లో పాల్గొని, జనరల్ మేనేజర్?కు గ్రాండ్ సెల్యూట్?ను అందజేశారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశాన్ని అందజేస్తూ రైల్వే సోదరులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును మనం అద్వితీయంగా కీర్తిస్తున్న తరుణంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ మన దేశాభివృద్ధికి సానుకూలంగా దోహదపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని ఆయన ప్రతి ఒక్కరికీ పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో దక్షిణ మధ్య రైల్వే పనితీరు గురించి మాట్లాడుతూ ఈ కాలంలో ప్రయాణీకుల, సరుకు రవాణా విభాగం రెండింటిలోనూ రికార్డు స్థాయి ప్రదర్శనలతో చరిత్ర సృష్టించబడిందని ఆయన పేర్కొన్నారు. ఈ జోన్ 2025 ఏప్రిల్ – డిసెంబర్ మధ్య రూ. 15,579 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసిందని, గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది 4శాతం పెరిగిందని ఆయన అన్నారు. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో తొలిసారిగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 257 రోజుల అతి తక్కువ వ్యవధిలోనే సరుకు రవాణా 100 మిలియన్ టన్నుల మార్కును అధిగమించడం ఈ జోన్?కు గర్వకారణమని అన్నారు. భద్రతను పెంచే దిశలో భాగంగా ట్రాక్?ల నిర్వహణకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు జోన్ 643 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్ధరణను పూర్తి చేసిందని జనరల్ మేనేజర్ తెలియజేశారు. ట్రాక్ జోడింపు పరంగా దక్షిణ మధ్య రైల్వే 30 కిలోమీటర్ల డబ్లింగ్, 115 కిలోమీటర్ల ట్రిప్లింగ్ , 2 కిలోమీటర్ల బైపాస్ లైన్?ను పూర్తి చేసిందని ఆయన తెలిపారు. అధిక రద్దీ ఉన్న మార్గాలలో సెక్షన్ సామర్థ్యాన్ని పెంచడానికి మొత్తం 435 రూట్ కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రారంభించడం జరిగింది. ఇది మునుపెన్నడూ ఏ రైల్వే జోన్ కూడా సాధించనటువంటి అత్యధిక ప్రగతి అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబర్ మధ్య కాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం, 39 లిఫ్టులు, 19 ఎస్కలేటర్లు ప్రారంభించారు. దీనితో జోన్ వ్యాప్తంగా మొత్తం 241 లిఫ్టులు, 100 ఎస్కలేటర్లు ఏర్పాటుచేయడ్డాయని ఆయన పేర్కొన్నారు. జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, చర్లపల్లి నుండి ముజఫర్?పూర్, తిరువనంతపురం స్టేషన్ల వైపు రెండు నూతన అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ రైళ్లను ప్రారంభించిందని ఆయన చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే వర్క్?షాప్?లు ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు రికార్డు స్థాయి పనితీరును కొనసాగిస్తూ 2,340 కోచ్?ల లక్ష్యాన్ని అధిగమించి 2,352 కోచ్?ల పి.ఓ.ఎచ్ అవుట్?వర్న్ నమోదుచేశాయని ఆయన తెలిపారు. అనంతరం రైల్వే ఉద్యోగులు, రైల్వే పాఠశాల, కళాశాల విద్యార్థులచే దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆర్పీఎఫ్ డాగ్ స్క్వాడ్ ప్రదర్శించిన వివిధ విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# మణికొండలో వాలీబాల్ టోర్నమెంట్



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 27)ః 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మణికొండ బతుకమ్మ గ్రౌండ్‌లో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు టీమ్‌లు పోటీల్లో పాల్గొనగా సాయి టీమ్ మొదటి ప్రైజ్ బంగారు పథకం సాధించగా, రెండవ ప్రైజ్ వెండి పథకం శ్రీకాంత్ టీమ్ సాధించారని ఠాకూర్ దీపక్ సింగ్ తెలిపారు.

# మదర్ థెరిస్సా అవార్డుకు ఎంపికైన అశ్వాల బాల్‌రాజ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 27) : మండల కేంద్రానికి చెందిన అశ్వాల బాల్‌రాజ్ మదర్ థెరిస్సా అవార్డుకు ఎంపిక అయినట్లు వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు మధుకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బాల్‌రాజ్ విలేకరులతో మాట్లాడుతూ.. తాను మండలంలో వివిధ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలందించినట్లు తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో చేసిన వివిధ సేవలను గుర్తించి మథర్ థెరిస్సా సేవా అవార్డుకు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. వచ్చే నెలలో రవీంద్ర భారతిలో ఈ పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందుకోనునట్లు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా

హయత్ నగర్, మేజర్ న్యూస్: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు మెజిస్ట్రేట్ జైలు శిక్షతోపాటు జరిమానా విధించారని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మాడుగుల మండలానికి చెందిన వెంకటయ్య, ఆదిభట్లకి చెందిన సురేష్ పట్టుబడడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసుల్లో హయత్ నగర్ సెకండ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ మంగళవారం తీర్పు వెల్లడిస్తూ వెంకటయ్య కు మూడు రోజుల జైలు శిక్ష రూ. 15 వేల జరిమానా, సురేష్ కు రెండు రోజుల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించారని తెలిపారు. వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడద ని సిఐ సూచించారు.

# శివగంగ జాతర ఏర్పాట్లపై సమీక్ష



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 27): మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి జాతరు ఏర్పాట్లపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శైలజ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎంపీవో రవీందర్‌రెడ్డి, శివగంగ ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లె కుమార్, రెవిన్యూ అధికారులు,విద్యుత్ అధికారి చక్రపాణి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భవన్ నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో సుమారు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న బంజారా భవన్ ను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ వాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దాదాపు 20 లక్షలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 27) గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ సహకారంతో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆమనగల్లు కస్తూరిబా విద్యార్థినీలు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుసిందరావు శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్ ఉపాధ్యాయినీలు ధనలక్ష్మి, వసంత, భవాని, నీరజ డాన్స్ మాస్టర్ రవికాంత్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి

## సీఐటీయు ఆల్ హమాలీ జిల్లా కోశాధికారి జె.పెంటయ్య

కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 27):రంగారెడ్డి జిల్లాలో హమాలీ కార్మికులుగా పని చేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయు ఆల్ హమాలీ జిల్లా కోశాధికారి జె.పెంటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశానికి పెంటయ్య,జిల్లా హమాలీ ఉపాధ్యక్షులు మల్లెపాక వీరయ్యలు పాల్గొని మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోర్టులను వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి రక్షణ లేదన్నారు. పని చేసేక్రమంలో మరణిస్తే కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. కార్మికుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నికలు వచ్చాయంటే కార్మికులపైన కపటప్రేమ చూపిస్తుందని,కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకుందని, తమ నిర్ణయాలను వెంటనే వెనుకకు తీసుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 12 న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో హమాలీ కార్మికులు రమేష్, మొగులయ్య, అంజయ్య, లక్ష్మణ్, కృష్ణయ్య, రామచంద్రయ్య,లక్ష్మయ్య, పాల్గొన్నారు.